సమావేశము – IV
వాల్యూం – I
నెం. 2

వెల : రూ. 40–00
16 డిసెంబర్, 2024
సోమవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

I. ప్రశ్నోత్తరాలు ... 01

II. సంతాప ప్రతిపాదనలు (సభాపతి స్థానం నుండి) ... 24

III. ప్రభుత్వ బిల్లులు : ... 25

1. 2024, తెలంగాణ యువ భారత వ్యాయామ విద్య మరియు క్రీడా విశ్వవిద్యాలయ బిల్లు – ప్రవేశపెట్టుట

2. 2024, తెలంగాణ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు – ప్రవేశపెట్టుట

IV. వాయిదా ప్రతిపాదనలు ... 25

V. స్వల్పకాలిక చర్చ : ... 26

"తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక విధానం" పై స్వల్పకాలిక చర్చ

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె.వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్.రమణయ్య శ్రీ సిహెచ్.నాగరాజు శ్రీ పి.వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి.వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(నాలుగవ సమావేశం - రెండవ రోజు)

సోమవారము, డిసెంబర్ 16, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ప్రకటన

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు సూచన. సభలో ప్రశ్నోత్తరాలకు ఒక గంట సమయం కేటాయించడం జరుగుతుంది. ప్రతి రోజు పది ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు ఆరు నిమిషాల చొప్పున సమయం కేటాయించడం జరుగుతుంది. కావున, గంటలో మొత్తం పది ప్రశ్నలను పూర్తి చేయాల్సి ఉంటుంది. అలా పూర్తి చేయకపోతే చివర్లో కొన్ని ప్రశ్నలు మిగిలిపోతాయి. సంబంధిత సభ్యులు అసంతృప్తికి లోనవడం జరుగుతుంది.

క్వశ్చన్ అవర్ యొక్క ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని గౌరవ సభ్యులు సుదీర్ఘ ఉపన్యాసాలు చేయకుండా కేవలం ప్రశ్నకు సంబంధించిన అంశానికి మాత్రమే పరిమితమై మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా, సంబంధిత గౌరవ మంత్రులు కూడా సభ్యులు అడిగిన విషయానికి మాత్రమే పరిమితమై సూటిగా సమాధానాలు చెప్పాలని కోరుతున్నాను. గౌరవ మంత్రులు మరియు సభ్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవహరించి, సభకు పూర్తిగా సహకరిస్తే, నిర్దేశించిన సమయంలో అన్ని ప్రశ్నలు పూర్తి చేసుకోవడంతోబాటు, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి మేలు చేసిన వారవుమవుతాము. అంతేకాకుండా, విలువైన సభా సమయం సద్వినియోగమై, రోజువారీ ఎజెండాలోని మిగతా అంశాలు కూడా పూర్తి చేసుకోవడానికి వీలవుతుంది. దయచేసి ఈ విషయంలో అందరూ సభకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పుడు క్వశ్చన్ అవర్. మొదటి ప్రశ్న.. క్వశ్చన్ నెం.395.

ప్రశ్న నెం.395(1)

గ్రామ పంచాయతీలలో బి.టి.రోడ్లు

సర్వశ్రీ చిక్కుడు వంశీకృష్ణ, బాలు నాయక్ నేనావత్, మల్‌రెడ్డి రంగారెడ్డి:- గౌరవనీయులైన పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో అనేక గ్రామ పంచాయతీలకు సరైన రోడ్లు లేవని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఇ) రాష్ట్రంలో పైన తెలిపిన అన్ని గ్రామ పంచాయతీలలో, నివాస కాలనీలలో బీటీ రోడ్లను వేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఈ) అయితే, అట్టి సహాయక పనులను ఎప్పటిలోగా చేపట్టి, పూర్తి చేయడమవుతుంది?

పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి డి.అనసూయ:- (అ)అవునండీ.

ఆ) (i) రాష్ట్రంలోని మొత్తం గ్రామపంచాయతీల సంఖ్య - 12,941

(ii) రోడ్డు ద్వారా అనుసంధానం చేయబడిన గ్రామ పంచాయతీల సంఖ్య – 12607

(iii) అనుసంధానం చేయని గ్రామ పంచాయతీల మొత్తం సంఖ్య – 334

(ఇ) అవునండీ, రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, నివాస కాలనీలు/జనావాసాలలో బీటీ రోడ్లు వేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

(ఈ) వీలైనంత త్వరగా పనులను చేపట్టడం జరుగుతుంది.

డా. చిక్కుడు వంశీకృష్ణ:- సమయమిచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. గౌరవ మంత్రివర్యులు సీతక్కగారు గ్రామ పంచాయతీలన్నింటికీ ఎక్కడైతే తండాలుగానీ, గూడేలలో గానీ బీటీ రోడ్లు వేస్తామని చెప్పడం వల్ల వారికి ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రం తీసుకొచ్చింది నీళ్ళు, నిధులు, నియామకాలతోబాటుగా basic amenities ప్రొవైడ్ చేస్తాము, మన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని చెప్పి గత ప్రభుత్వంలోని పెద్దలు మాజీ సి.యం.గానీ, అప్పుడున్నటువంటి మంత్రులు గానీ ఎన్నో రకాలుగా చెప్పడం జరిగింది. వారి పరిపాలనలో అన్ని గ్రామాలకు రోడ్లు లేక అస్తవ్యస్తమై బడ్జెటు కేటాయించకపోవడం వల్ల, చాలా గ్రామాలన్నీ కూడా damage అయ్యాయి. మాకున్న లెక్కల ప్రకారంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతమున్నటువంటి ప్రభుత్వ లెక్కల ప్రకారంగా 422 గ్రామాలకు ఎటువంటి రోడ్లు లేవు.

(అంతరాయం)

అదే విధంగా, 3177 ఆవాసాలకు బీటీ రోడ్లు లేవు. అదే విధంగా, ఎక్కడైతే గూడేలు, తండాలు గ్రామ పంచాయతీలు చేశామని గతంలో గొప్పలు చెప్పుకున్నటువంటి మాజీ ముఖ్య మంత్రిగారు గానీ, మాజీ మంత్రులను గానీ నేనొకటి అడుగుతున్నాను అధ్యక్షా. తండాలను గ్రామ పంచాయతీలు చేశారు. అక్కడ ఎలాంటి రోడ్లు లేవు. సాగునీరు సరిగా ఇవ్వలేదు. అదే విధంగా గ్రామ పంచాయతీలు ఏవైతే ఉండాలో అవన్నీ కూడా లేవు. సీతక్కగారు చెప్పిన విధంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటికే రెండు, మూడు దఫాలుగా సీ.ఆర్.ఎఫ్. గ్రాంట్లు మరియు ఎం.ఆర్.ఆర్. గ్రాంట్లు ఇవ్వడం జరిగింది. అన్నింటినీ మించి అన్ని గ్రామాలకు, తండాలకు, గూడేలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించవలసిందిగా నల్లమల బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

రెండవది.. నల్లమల తెలంగాణ రాష్ట్రానికి ఒక ఊటీ లాంటిది. తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరునిచ్చేటటువంటి ఈ నల్లమలలో ఇప్పటి వరకూ చాలా చెంచు పెంటలున్నాయి. నా అచ్చంపేట నియోజకవర్గంలో 39 చెంచు పెంటలు నల్లమల ఫారెస్టులో ఉన్నాయి. ముఖ్యంగా మల్లెల తీర్థం, అప్పాపూర్ పెంట, బైరాపూర్ చెరువు, సలేశ్వరం వ్యూపాయింటు, ప్రతాపరుద్రుని కోట, అక్కమహాదేవి గుహలు, పెద్దరేవు, గీసుగండి, గున్నపెంట, అంతర్గంగ, ఇటువంటివి 22 ఉన్నాయి. వీటికిప్పటివరకూ రోడ్డు సౌకర్యం లేదు. మొన్ననే మా గౌరవ మంత్రివర్యులు సీతక్కగారు, నేను అక్కడున్న చెంచులకు దుప్పట్లు పంపిణీ చేద్దామని వెళితే 7 కిలోమీటర్లు గంటన్నర ప్రయాణం పట్టింది. కాబట్టి, దయచేసి, వీలైన చోటల్లా బీటీ రోడ్డు వేయించండని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దలు రేవంత్ రెడ్డిగారితోబాటు, మా అక్క సీతక్కకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక వేళ బీటీ రోడ్డు వీలు పడకపోతే, ఫారెస్టు పర్మీషన్ ఇవ్వకపోతే, కనీసం మెటల్ రోడ్డు వేయించాలని కోరుతా ఉన్నాం. ఈ మధ్య కాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి Inter-State connecting bridge between Maddimadugu and Macherla.. అక్కడ కృష్ణా నది పోతుంది, దానిపైన బ్రిడ్జి వేసినట్లయితే, గుంటూరు గానీ, ప్రకాశం గానీ, కృష్ణా జిల్లానుంచి బెంగళూరు పోయేటువంటి రోడ్డు బైపాస్ వల్ల దాదాపు 75 – 100 కిలో మీటర్లు తగ్గే అవకాశముంది. దానిపైన గౌరవ ముఖ్యమంత్రిగారిప్పటికే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడినందుకు ఈ నల్లమల ప్రాంత

ప్రజల తరఫున, ఈ రాష్ట్ర ప్రజల తరఫున వారికి నేను కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

10.10 ఉ. అదేకాకుండా నల్లమల దగ్గర ఉన్న శ్రీశైలం ప్రాంతానికి రాత్రి తొమ్మిది గంటలకు వచ్చే ప్రయాణికులను శ్రీశైలం చెక్‌పోస్ట్ దగ్గర ఆపుతారు అధ్యక్షా. మళ్ళీ ఉదయం ఆరుగంటలకే వాళ్లని అనుమతిస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎలివేటెడ్ కారిడార్‌ను ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే అక్కడ ఉన్న సంబంధిత కేంద్ర మంత్రులతో మాట్లాడటం జరిగింది. అది చివరి దశలో ఉంది. త్వరలోనే వాటిని కూడా తీసుకువచ్చి శ్రీశైలం వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా 24 గంటలూ ఫోర్‌ట్రాక్ ఎలివేటెడ్ కారిడార్‌ను చేయాలని కోరుతున్నాము.

అదేవిధంగా మద్దిమడుగు ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాచీనమైన అత్యంత ప్రసిద్ధి గాంచిన దేవాలయం అధ్యక్షా. నిన్ననే బ్రహ్మోత్సవాలు అయిపోయాయి అధ్యక్షా. దాదాపుగా ఐదు లక్షల మంది భక్తులు వచ్చారు. ఆ దేవాలయానికి వెళ్ళే రోడ్డు సింగిల్ రోడ్డు. పదర మండలం హెడ్‌క్వార్టర్ నుంచి మద్దిమడుగు వరకు సింగిల్ రోడ్డు ఉండటం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. దయచేసి ఆరోడ్డును వైడనింగ్ లేదా డబుల్‌రోడ్డు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను అధ్యక్షా. ఇదేకాకుండా ఈ మధ్యకాలంలో వరదల వల్ల డ్యామేజీ అయినట్టి పంచాయితీరాజ్ రోడ్లు కానీ బ్రిడ్జిలను వెంటనే చేపట్టాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. అదేవిధంగా సిఆర్ఆర్ (కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్) గ్రాంటుతోపాటు ఎంఆర్ఆర్ (మెయింటెనెన్స్ ఆఫ్ రూరల్ రోడ్స్) గ్రాంటుని కూడా వెంటనే విడుదల చేసి దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతూ, ఈ విషయాలన్నిటినీ గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువెళుతున్నాను. థాంక్యూ.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి రోడ్ల గురించి ఒక్కసారి ఆలోచిస్తే.. మీరు కూడా గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చిన వారే. ఉన్న రోడ్లను వెయ్యకపోగా అసలు రోడ్లే లేనటువంటి ప్రాంతాలు ఇప్పటికీ కూడా కనీసం నడవలేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. గ్రామపంచాయితీలకు రావలసిన నిధులను..

(సార్ ..క్వశ్చనా స్పీచా అంటూ శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి తన సీట్లో నుంచి కామెంట్ చేశారు)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- నీకు (ప్రశాంత్‌రెడ్డిని ఉద్దేశించి) ఆడకిపోయి కూర్చునేదుండా అధ్యక్షా, వాళ్ళు (బీఆర్ఎస్ సభ్యులనుద్దేశించి) ఇవన్నీ సరిగ్గా చేసి ఉంటే ఇపుడు మేమెందుకు అడుగుతాము? వీళ్ళు చేయకనే కదా మేము అడుగుతున్నాము. అడిగే దానికి కూడా సరిగా జవాబు వాళ్ళు ఇచ్చి ఉంటే ఇప్పుడు ఈ గతి రాకుండా ఉండేది కదా!

అధ్యక్షా, మంత్రిగారు మేము ఇప్పటిదాకా చేయలేదు అనే మాట వాస్తవం, త్వరలో చేస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. ఒక్కటి ఆలోచించండి అధ్యక్షా. గ్రామపంచాయితీ నిధులను కూడా ఒక సర్పంచ్‌కు ఉండేటువంటి హక్కులను కూడా కాలరాసినటువంటి పది సంవత్సరాల ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అధ్యక్షా. గ్రామపంచాయితీ సర్పంచులను నిమిత్తమాత్రులుగా చేశారు. గ్రామ పంచాయితీలలో ఉండే సర్పంచులు కనీసం కరెంటు బల్బు వేయలేని పరిస్థితి తెచ్చినారు బీఆర్ఎస్ హయాంలో. మనందరం అది చూస్తున్నాము. గ్రామపంచాయితీలను అధోగతి పాలు పట్టించారు. ఈరోజు వాళ్ళు ఇంకా మాట్లాడితే ఎట్లా అధ్యక్షా. చేస్తాము, చేయబోతున్నాము అని చెపుతుంటే వినాలి కదా! గ్రామపంచాయితీలకు ఏమి కావాలో, ఎట్లా ఉండాలో అడగండి. అది చెప్పడం లేదు. ఆ .. ఓ .. అంటే అయిపోయిందా, మాకు రాదా అట్లా అనడం?

(ఈ సందర్భంగా సార్, మాకు మైకు ఇవ్వండి.. అని బీఆర్ఎస్ సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీహరీష్‌రావు గార్లు కోరారు.)

అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. గ్రామపంచాయితీలకు ఉండేటువంటి అధికారాలను తిరిగి

ఇవ్వమని ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని, సీతక్క గారిని నేను కోరుతున్నాను. ఎందుకంటే గ్రామాల్లో ఒక్క కరెంటు బల్బు కూడా కొనలేనటువంటి పరిస్థితి. చట్టం తెచ్చారో మరేంచేశారో కాంట్రాక్టరుకి ఇచ్చి ఇప్పటిదాకా సర్పంచులు గ్రామ పంచాయితీలలో దిష్టి బొమ్మలాగా మిగిలిపోయారు. వారికి ఏ హక్కులు లేవు, ఏ డబ్బులు లేవు, ఏమీ లేకుండా ఉన్నది. కాబట్టి మీరు రోడ్లు వేసేదానితో సహా గ్రామాలకు ఇవ్వాల్సినటువంటి వచ్చేటువంటి నిధులను గ్రామపంచాయితీలకు ఇవ్వాలని మీద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

ఎందుకంటే గ్రామపంచాయితీ నిధులు, గ్రామ పంచాయితీలకు రావలసిన వాటా వాళ్ళకి ఇవ్వలేకపోయారు. కాబట్టి వారికి వచ్చేవాటాను, గ్రామపంచాయితీలకు రావలసిన అమౌంటును నేరుగా గ్రామపంచాయితీలకే ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను. గ్రామాల్లో రోడ్లు కూడా ఎప్పటి వరకు పూర్తిచేయాలని మీరు నిర్ణయించారో మాకు చెపితే మేము కూడా గ్రామాలలో ఉన్న ప్రజలకు చెప్పడానికి వీలవుతుందని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. ఈ పనులను ఎప్పుడు మొదలుపెడతారో, ఎప్పటివరకు పూర్తి చేస్తారో, గ్రామపంచాయితీలకు ఉండే రోడ్ల పనులను ఎప్పటివరకు పూర్తి చేస్తారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా.

(అధ్యక్షా, మా నుంచి ఒక్కరికి అవకాశం ఇవ్వండని.. తమ తమ సీట్లలోనుంచి బీఆర్ఎస్ సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీ హరీష్‌రావు గార్లు అడిగారు)

మిస్టర్ స్పీకర్:- ఇది క్వశ్చర్ అవర్ కదా! మీరిద్దరూ గతంలో ఎల్.ఎ మినిస్టర్లుగా చేసారు. ఎవరైతే సిగ్నటరీ సభ్యులు ఉంటారో వారికి మాత్రమే ఆ ప్రశ్నపై మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. మీకు తెలుసు.

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, నేను మాట్లాడిన తరువాత మళ్ళీ వాళ్ళని మాట్లాడమనండి. ఇందాక వంశీకృష్ణ గారు లేవనెత్తినటువంటి అంశం నల్లమలకి సంబంధించింది. అధ్యక్షా మానవ వికాసానికి, సమాజ అభివృద్ధికి రహదారులే జీవన రేఖలు.

రోడ్లు లేనటువంటి గ్రామాల పరిస్థితి ఎలా వుంటది, అభివృద్ధి ఎంత వెనకవేయబడుతుంది అనడానికి నేను పుట్టినటువంటి ఆదివాసీ గూడెంలు, పల్లెలు, తండాలు అటవీప్రాంతాల పరిస్థితి మాకు తెలుసు. ములుగు గానీ, నేను ఇన్‌చార్జ్‌గా ఉన్నటువంటి ఆదిలాబాద్ కానీ, నేను నిరంతరం పర్యటన చేస్తున్నటువంటి అచ్చంపేట కానీ.. కాబట్టి అలాంటి గ్రామాలకు ఖచ్చితంగా రోడ్లు వేయాలనే లక్ష్యంతో ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఒక ప్రత్యేకమైన నిర్ణయం తీసుకున్నారు.

రాబోయే నాలుగు సంవత్సరాలలో రూ.12 వేల కోట్లతో, 17 వేల కిలోమీటర్ల రోడ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పటికీ ఈ ఏడాది సిఆర్ఆర్ క్రింద రూ.2311 కోట్లను మంజూరు చేసి దాదాపు 2400 కిలోమీటర్ల నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియ జరిగి కొన్ని పనులను కూడా చేపట్టడం జరిగింది. రాబోయే రోజుల్లో ఇందాక మల్‌రెడ్డి రంగారెడ్డిగారు కానీ, వంశీకృష్ణగారు కానీ లేవనెత్తినటువంటి రోడ్లకు సంబంధించి ఖచ్చితంగా రూ.12 వేల కోట్లను ఖర్చు చేస్తాము, 11 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేస్తాము. అదేవిధంగా తొందరలోనే 12 వందల కిలోమీటర్లను సంబంధించినటువంటి కొత్త రోడ్లను కూడా వేయడానికి ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసుకున్నాము.

ప్రతి గ్రామం నుంచి గ్రామ పంచాయితీ నుంచి బిటి రోడ్లు వేయడం జరుగుతది. పోయిన నెలలో సిసి రోడ్ల కోసం రూ.324 కోట్లను విడుదల చేయడం జరిగింది. గత మార్చి నెలలో రూ.600 కోట్లను సిసి రోడ్లకు కేటాయించడం జరిగింది. ఇప్పుడు సి. ఆర్.ఆర్., ఎం.ఆర్.ఆర్ క్రింద రూ.1150 కోట్లను తొందరలోనే మంజూరు చేస్తాము. మొన్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు రూ.50 కోట్లను విడుదల చేయడం జరిగింది. తొందరలోనే ఆ రోడ్ల నిర్మాణం చేపడతాం. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ హయాంలో రూ.2200 కోట్లు మాత్రమే వారు మంజూరు చేయడం జరిగింది. ఆ రోడ్లన్ని గుంటలుగా ఉండడంతో ఇప్పుడు మేము ఆ రోడ్లను యుద్ధప్రాతిపదికన తీసుకుంటాము.

అచ్చంపేట ముఖ్యంగా వైల్డ్ లైఫ్ ఏరియా. ట్రైబల్ ప్రాంతాలన్నీ కూడా రెగ్యులర్‌గా ఎదుర్కొంటున్న సమస్య ఇది. వైల్డ్‌లైఫ్ ఉండటంతో ఇటు మా ఏటూరి నాగారం కావచ్చు, అటు కవ్వాల్ ప్రాంతం కావచ్చు, అచ్చంపేట టైగర్ జోన్‌లో కావచ్చు, వందల సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్న ఆదివాసీ గూడేలకు రోడ్డు రవాణా సౌకర్యం ఆటంకంగా కూడా మారుతుంది. కాబట్టి ఇక్కడ నుంచి ఒక ప్రత్యేకమైన అధికారిని నియమించి సకాలంలో చెంచు పెంటలకు కూడా పర్మిషన్ వచ్చి రోడ్లు వేసే విధంగా కృషి చేస్తామని తెలియజేస్తూ ఖచ్చితంగా రాబోయే కాలంలో అన్ని రోడ్లకు ప్రతి జి.పి నుంచి మండల కేంద్రానికి ప్రతి హాబిటేషన్ నుంచి గ్రామపంచాయితీకి రోడ్ల నిర్మాణం చేస్తామని తెలియజేస్తున్నాను.

డా.చిక్కుడు వంశీకృష్ణ:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు రోడ్ల నిర్మాణాలు వెంటనే చేపడతామని చెప్పినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక చిన్న విషయం అధ్యక్షా, మండల హెడ్‌క్వార్టర్లలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయి. జనాభా పెరగడం వల్ల రహదారులు చాలా ఇరుకుగా అయ్యాయి కాబట్టి అన్ని మండల హెడ్‌క్వార్టర్లలో ఫోర్‌ట్రాక్ రోడ్డు విత్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుంది అధ్యక్షా. ఫోర్‌ట్రాక్ రోడ్డును మండల హెడ్‌క్వార్టర్లలో అటువైపు, ఇటువైపు రెండు కిలోమీటర్లు మండల హెడ్‌క్వార్టుకు అప్రోచింగ్ రోడ్డు వేసి అక్కడ ఉన్నటువంటి ట్రాఫిక్ జామ్‌ని నివారించాలి. ప్రతి మండల హెడ్ క్వార్లర్‌కు ఫోర్‌ట్రాక్ రోడ్డు వేయాలని గౌరవ మంత్రిగారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా, థాంక్యూ.

10.20 ఉ. **మిస్టర్ స్పీకర్**:- ప్రశ్న నెం. 475 (2) మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్మికుల క్రమబద్ధీకరణ.. ఈ ప్రశ్నను చివరలో తీసుకోబడుతుంది.

ప్రశ్న నెం.445(3)

గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు సంబంధించిన పెండింగు బిల్లుల చెల్లింపు.

సర్వశ్రీ.. టి. హరీష్‌రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, డా. సంజయ్, శ్రీ చింతా ప్రభాకర్, శ్రీమతి కోవా లక్ష్మి, శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి.. ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

అ) 2024 నవంబర్ 1వ తేదీ వరకు రాష్ట్రంలోని గ్రామపంచాయతీల సర్పంచులకు చెల్లించే బిల్లుల మొత్తం ఎంత;

ఆ) పెండింగు బిల్లుల క్లియరెన్సు కోసం సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, ఇతర స్థానిక సంస్థలకు చెందిన ఇతర ప్రజా ప్రతినిధులు ఆందోళన చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఇ) అయితే, అట్టి బిల్లులను ఎప్పటిలోగా పరిష్కరించడమవుతుంది?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు (శ్రీమతి డి. అనసూయ):- (అ) 2024 నవంబర్ 1వ తేదీ వరకు రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సర్పంచులకు చెల్లించె బిల్లుల మొత్తం రూ. 691.93 కోట్లు.

ఆ) లేదండి.

ఇ) త్వరలో చెల్లించడమవుతుంది.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, ఈరోజు గౌరవ మంత్రిగారు రూ.691 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో మీరు చూస్తే అధ్యక్షా బడా బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు వస్తున్నాయి. చిన్నచిన్న

కాంట్రాక్టర్లకు, ఒక సంవత్సర కాలం నుండి రూ.691 కోట్లు ఇవ్వకుండా సర్పంచ్‌లను, ఎంపిటీసీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నది. చివరికి ఆ సర్పంచులు, ఎంపిటీసీలు గవర్నరుగారిని కలిసి మొరపెట్టుకున్నారు. మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారు. ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వస్తే వాళ్లను అరెస్టు చేసి..

(అంతరాయం)

స్పీకర్ సార్, సభను కొంచెం ఆర్డర్‌లో పెట్టండి. మొన్ననే రెండు రోజులు ట్రెయినింగ్ ఇచ్చారు, ఇదేనా సార్ ట్రెయినింగు? (ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నవ్వులు) సార్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా కేసీఆర్‌గారి నాయకత్వంలో తీర్చిదిద్దబడ్డాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అనే కార్యక్రమాలు పెట్టి ప్రతి నెలా పల్లె ప్రగతి క్రింద గ్రామాలకు రూ. 275 కోట్లు ఇచ్చాం. పట్టణ ప్రగతి క్రింద రూ.150 కోట్లు ఇచ్చాం. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ఏడాది కాలంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి క్రింద ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వకపోవడం వల్ల ఈరోజు ఈ సమస్య వచ్చింది. అధ్యక్షా ఇది నేను చెబుతున్నది కాదు, కేంద్ర ప్రభుత్వం చెప్పింది. దేశంలో ఉత్తమ గ్రామపంచాయతీల అవార్డులు ప్రకటిస్తే, top 20 awardsలో 19 అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయి. 20లో 19 తెలంగాణకు వచ్చిన ఘనత కేసీఆర్‌గారిది, బీఆర్ఎస్ ప్రభుత్వానిది. సో ఆ రకంగా పల్లె ప్రగతి పట్టణ ప్రగతి పనులు చేశాం. ట్రాక్టరు, ట్యాంకరు, నర్సరీ, వైకుంఠధామాలు, డంప్ యార్డులు పెట్టి తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌గారిది, బీఆర్ఎస్ ప్రభుత్వానిది.

అధ్యక్షా, మేము గౌరవ మంత్రిగారిని కోరేది ఒక్కటే. ఇవ్వాళ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్ఎఫ్‌సి నిధులు విడుదల కావట్లేదు, EGS నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా డైవర్ట్ చేసినారు. 15th Finance Committee డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా డైవర్టు చేసినారు. జనరల్ ఫండ్ డబ్బులు, వాళ్ల డబ్బులు వాళ్లు ఖర్చు పెట్టినా కూడా ఫైనాన్స్ నుండి క్లియరెన్సు ఇవ్వకుండా, చెక్కులు పాస్ కాక, ఇవ్వాళ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునేటటువంటి పరిస్థితి వచ్చింది. అప్పులుచేసి, బంగారం కుదువపెట్టి పనులు చేస్తే, బిల్లులు ఇవ్వరా అధ్యక్షా? ఒక్కనవంబర్ నెలలో, బడాబడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్లకు పైగా బిల్లులు ఇచ్చారు. ఒక్కనెలలో రూ.1200 కోట్లు బడా కాంట్రాక్టర్లకు ఇస్తారు, ఈ చిన్న కాంట్రాక్టర్లకి ఐదు లక్షలు, పది లక్షల పనులు చేసిన ఎంపిటీసీలు, జడ్‌పిటీసీల మీద ఎందుకు పగబట్టి, కక్షతో వాళ్లని ఇబ్బంది పెడుతున్నారని చెప్పి, ఈరోజు ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈరోజు పరిస్థితి ఏమయింది? గ్రామ పంచాయతీలకు రెగ్యులర్‌గా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడం వలన చివరికి ఏందాకా వచ్చిందంటే అమెరికా దేశం తెలంగాణకు పోతే చికున్‌గున్యా వ్యాధులు వస్తున్నాయి జాగ్రత్త అని అమెరికా దేశం, ఆ దేశ పౌరులను హెచ్చరించే పరిస్థితి ఏర్పడిందంటే, పల్లెలను ఏ రకంగా మీరు నిర్లక్ష్యం చేశారో అర్థమవుతున్నది.అమెరికా ఆ విధంగా హెచ్చరించిందంటే ఇది మన రాష్ట్రానికి అవమానం, ఈ దేశానికి కూడా అవమానం. మీ పాలన గారకంగా ఉంది. సో దయచేసి మేం కోరేది ఒక్కటే అధ్యక్షా. వీళ్లు బిల్లులే కాదు అధ్యక్షా, ఎంపిటీసీలు, సర్పంచులు, జడ్‌పిటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలు అయింది. ఇంకా వాళ్ల జీతాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఒకటో తారీఖు జీతమిస్తామని చెబుతారు, ఎంపిటీసీలకు, జడ్‌పిటీసీలకు, దిగిపోయి తొమ్మిది నెలలు అయినా వాళ్ల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ జీతాలు ఇవ్వరైతిరి, పనిచేసిన దానికి బిల్లులు ఇవ్వరైతిరి. వాళ్లు మిత్తీలు కట్టలేక, అప్పులు కట్టలేక చాలా బాధల్లో ఉన్నారు. నేను సూటిగా మంత్రిగారిని అడిగేది ఒక్కటే. దయచేసి త్వరలో ఇస్తాము, తొందరలో ఇస్తాము అని కాకుండా, స్పష్టమైన డేట్ చెప్పండి. త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పెట్టబోతున్నారు. ఆ లోపు వాళ్ల బిల్లులన్నీ కూడా క్లియర్ చేయాలని కోరుతున్నాను.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఏం చెప్పారు అధ్యక్షా. రాజీవ్ గాంధీగారు తెచ్చిన 73, 74వ సవరణ ప్రకారంగా మీరు గ్రామ పంచాయతీలను బలోపేతం చేస్తామన్నారు. నిధులు విడుదల చేస్తామన్నారు. కాని మీరు అదేం చేయకుండా, మోసం చేస్తున్నారు. మాజీ సర్పంచులకు పించను

ఇస్తామన్నారు. పింఛన్ మాట దేవుడెరుగు, వచ్చే జీతం కూడా ఇస్తలేరు. ఆ పింఛను ఎప్పటి నుండి ఇస్తరో, జీతాలు ఎప్పటిలోగా క్లియర్ చేస్తారో, బిల్లులు ఎప్పటిలోగా క్లియర్ చేస్తారో స్పష్టంగా చెప్పాలని మీ ద్వారా అడుగుతా ఉన్నా.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసింది కాంగ్రెస్ పార్టీ అని చాలా సార్లు ముఖ్యమంత్రిగారు, మంత్రులు కూడా చెబుతుంటారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులను హైదరాబాద్‌కి తీసుకువచ్చి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని నిరసన ప్రదర్శనలు చేయించారు. మేము అప్పుడు అనుకున్నాము కాంగ్రెస్ పార్టీ వారికి మద్దతుగా ఉంటుందని. మా జనగామ నియోజకవర్గంలో 8 మండలాల్లో 127 గ్రామాల్లో ప్రతి సర్పంచ్‌కి దరిదాపుగా మొత్తం రూ.45 కోట్ల రూపాయల బిల్లులు నేడు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ 12 నెలల కాలంలో ఒక్క రూపాయి కూడా రాలేదు. బచ్చన్నపేట మండలంలో ఒక చిన్న గ్రామం బస్వాపురంలో ఒక దళిత మహిళ ఉన్నది. ఆమెకి 7 లక్షల రూపాయల బిల్లు పెండింగ్‌లో ఉన్నది. చిన్న రామంచర్ల అని మాజీ సర్పంచి కరీనా బేగం అని ఒకామె ఉంది. బిడ్డ పెళ్లి పెట్టుకున్నారు. 25 లక్షల రూపాయల బిల్లు పెండింగ్ ఉంది. కుదవపెట్టడానికి ఇంట్లో బంగారం కూడా లేని పరిస్థితి. అదే బచ్చనపేట మండలంలో నాగిరెడ్డిపల్లి అని మరో గ్రామం ఉంది. అక్కడ భవాని అని ఒకామె ఉంది. వాళ్ల ఇల్లు కూడా కుదువపెట్టుకున్నారు. మేము చేయలేదని చెప్పి మీకు అధికారం ఇచ్చారు ప్రజలు. మీరు ప్రజలకు చేస్తామని చెప్పారు. నా నియోజకవర్గంలో ఉండే 127 మంది సర్పంచులకు రావలసిన బిల్లులను దయచేసి ఒక వారం, పది రోజుల్లో ఇవ్వాలని కోరుతున్నాను. వాళ్ల ఇంట్లో పెళ్లిళ్లకు గాని, మిగతా కార్యక్రమాలు గాని చేసే పరిస్థితి లేదు. అందులో సగం మంది మహిళ ప్రతినిధులున్నారు. అందరూ పేదవాళ్లే. ఈ బిల్లుల కోసం అందరూ సెక్రటేరియట్‌కి లేదా మిగతా చోట్లకి పిలిపిస్తే ఉదయం 4 గంటలకే వస్తున్నారు. అందులో మహిళలు కూడా ఉన్నారు. ఆనాడు రజాకార్ల సమయంలో కూడా ఇంత నిర్బంధం లేదు. మహిళా పోలీసులు లేకుండా మహిళా మాజీ సర్పంచులను అరెస్టు చేసి, లోపల పెడుతున్నారు. దయచేసి వాళ్ల బిల్లులు క్లియర్ చేసి, నిరసన తెలపకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

10.30 ఉ. **శ్రీ కాటిపల్లి వెంకటరమణా రెడ్డి**:- అధ్యక్షా, మీ ద్వారా ఒక చిన్న విషయాన్ని సభలో ఉన్న సభ్యులందరికీ తెలియజేయాలనుకుంటున్నాను. కామారెడ్డి నియోజకవర్గంలో సర్పంచ్‌లకు సుమారు రూ. 7 కోట్లు ఇప్పటి వరకు పెండింగ్ ఉన్నాయి. గత రెండు, మూడు సంవత్సరాలుగా పాత ప్రభుత్వమా, కొత్త ప్రభుత్వమా అని కాకుండా సర్పంచ్‌లతో మన ఊరు మన బడి, వైకుంఠధామం, ట్రాక్టర్లు, సి.సి. రోడ్లు, డ్రైనేజీలు వంటి పనులు చేయించుకొని అందరూ చెప్పినట్లు అన్ని వేయించమని ప్రొసీడింగ్స్ ఇచ్చి, శాంక్షన్లు ఇచ్చారు. సరే పల్లెలన్ని శుభ్రంగా ఉన్నాయా, పవిత్రంగా ఉన్నాయా, అశుభ్రంగా ఉన్నాయా, ఇప్పుడు అక్కడ రోగాలొస్తున్నాయా అన్న విషయం పక్కన పెడితే, పనులు చేసినటువంటి సర్పంచ్‌లు మాత్రం సచ్చిపోయే కాలం వచ్చింది. గత ప్రభుత్వంలో కూడా ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాన్ని చాలా సార్లు గౌరవ మాజీ మంత్రులు అందరూ కూడా చూశారు. నేను ఎవ్వరినీ కూడా విమర్శించడం లేదు. కానీ ఆడవాళ్లు కూడా సర్పంచులుగా చేసిన వారున్నారు. వారందరూ కూడా అందరూ చెప్పినట్లు అన్ని కుదవ పెట్టుకొని చేశారు. మిత్తీకి కూడా సరిపోని పరిస్థితికి వచ్చింది. గత మూడు సంవత్సరాలుగా స్కూల్స్‌లో మన ఊరు మన బడి అనే ఒక ప్రోగ్రామ్ పెట్టి అక్కడ భవనాలు కట్టించి, వైకుంఠధామాల దగ్గర పెట్టించి, ఫైనాన్స్ అప్రూవల్ తీసుకొని శాంక్షన్లు ఇచ్చారు తప్ప ఇప్పటి వరకూ కూడా వారికి బిల్లు పేమెంట్స్ రాలేదు. గత ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా లేక ఇంకొక ఫండ్స్ ద్వారా పనులు చేయించి ఉండవచ్చు. కేంద్ర ప్రభుత్వమా, రాష్ట్ర ప్రభుత్వమా అనే రాజకీయం చేయడం లేదు. అది ఏ ప్రభుత్వం అనేది ఇక్కడున్న సభ్యులందరికీ తెలుసు. కానీ సర్పంచ్‌లకు డబ్బులు రావాలనేది ముఖ్యమైన సందర్భం. ఇక్కడున్న పంచాయతీ రాజ్ మినిస్టర్ లేక ఫైనాన్స్ మినిస్టర్ గానీ, ఫైనాన్స్ సెక్రటరీ

రామకృష్ణా రావు గారు గానీ, ఇక్కడున్న ముఖ్యమంత్రిగారు గానీ, శాసన సభ్యులు గానీ, ఇది ఒక్కరి సమస్య కాదు. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పినట్లు, హరీష్‌రావు గారు చెప్పినట్లు, వంశీ గారు చెప్పినట్లు, ఆఖరికి సీతక్క గారి నియోజకవర్గంలో కూడా ఉద్దెరులు అలాగే ఆగిపోయాయి. వాళ్ల బ్రతులకు బండలైపోతున్నాయి. వారు చచ్చిపోయే కాలం వచ్చింది. వారు ఏ సర్పంచ్‌లు, ఏ పార్టీకి చెందిన వారనే విషయం పక్కన పెడదాము. ఏ ప్రభుత్వం ఉంటే ఆ లోకల్ బాడీలో ఆ ప్రభుత్వ సర్పంచ్‌లే ఉంటారు. ఎంపిటీసీలు, జడ్‌పిటీసీలు ఉంటారు. ఒకవేళ అటు, ఇటూ మారితే మారుతారు. కానీ పని చేసేది మాత్రం ప్రోత్సహించిన అప్పటి మంత్రులా, అప్పటి శాసన సభ్యులా, లేకపోతే బాధ్యతగా అదే ఛైర్ కంటిన్యూ చేస్తున్న ఇప్పటి కొత్త శాసన సభ్యులా, కొత్త మంత్రులా, కొత్త ప్రభుత్వమా అనే విషయం పక్కన పెడితే, వారికి డబ్బులు ఇవ్వవలసిన అవసరం ఉన్నది. కానీ వారికి ఇవ్వనే ఇస్తలేరు. ఇవ్వాల్టివరకు కూడా ఏ గ్రామానికి వెళ్లినా, వాళ్లని చూస్తే వారి కాళ్లకు మెట్టెలుండవు, మెడలో కనీసం పుస్తెలతాడు కూడా ఉండదు. వారు కూడా పనులు చేశారు అధ్యక్షా. కాబట్టి, మీరా, నేనా అని కాకుండా తొందరగా డబ్బును రిలీజ్ చేయాలని అడుగుతున్నాను. అలాగే నేను ఏదైతే ప్రశ్న..., ఇప్పుడైతే ఖచ్చితంగా డబ్బులు రిలీజ్ చేయాల్సిన పరిస్థితి ఉన్నది. అన్నా, ఒకరి మీద ఒకరు దూషణలు చేసేకన్నా సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తదనే అనుకుంటున్నాను. కాబట్టి, రానున్న ఒక నెల లోపల పెండింగ్ బిల్స్ రిలీజ్ చేయాలని సర్పంచ్‌ల తరఫున, ఎంపిటీసీల తరఫున, జడ్‌పిటీసీల తరఫున, అందరి తరఫున కోరుతున్నాను. అందరి సమస్యలున్నాయి కాబట్టి, వారికి డబ్బులు రిలీజ్ చేయాలని, 119 మంది శాసన సభ్యులు ఏకగ్రీవంగా కోరాలని కోరుతున్నాను.

శ్రీమతి కోవా లక్ష్మి :- నమస్కారం అధ్యక్షా. ఈరోజు గ్రామ పంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తుల పెండింగ్ బిల్లుల చెల్లింపు గురించి నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అధ్యక్షా. గ్రామ పంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తుల నిధులు ఆ రోజు నుండి...., కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం పూర్తి అయ్యింది. మరి ఇప్పటి వరకు కూడా ఆ పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడం వల్ల సర్పంచ్‌లు, ఎంపిపిలు, జడ్‌పిటీసీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, ఎంపిపిల ఫోరం అధ్యక్షులు, జడ్‌పిటీసీ ఫోరం అధ్యక్షులు గౌరవ పంచాయతీ రాజ్ మంత్రివర్యులను కలవడం జరిగింది. గత ప్రభుత్వంలో చేశారు కాబట్టి వారే ఇవ్వాలని గౌరవ మంత్రి శ్రీమతి సీతక్క గారు కూడా మాట్లాడడం కరెక్ట్ కాదు అధ్యక్షా. తప్పకుండా గత ప్రభుత్వంలో ఉన్న బిల్స్ కూడా మీ ప్రభుత్వంలో తప్పకుండా ఇవ్వవలసిందే. గత ప్రభుత్వంలో చేశారు వాళ్ళే ఇవ్వాలంటే గత ప్రభుత్వం ఈ రోజు లేదు కదా అధ్యక్షా. ఉంటే ఖచ్చితంగా ఇస్తుండే. కాబట్టి ఈ రోజు ఈ బిల్స్ మరియు "మన ఊరు – మన బడి" బిల్స్ కూడా పెండింగ్‌లో ఉన్నాయి. సర్పంచ్‌లు, ఎంపిపిలు, జడ్‌పిటీసీల గౌరవ వేతనాల బిల్స్ కూడా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా పూర్తిగా చెల్లించాలని ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. తొందరలోనే ఈ బిల్స్‌ను పూర్తిగా ఇవ్వాలని కోరుతూ, ఇంకొకటి అధ్యక్షా, పంచాయితీ రాజ్ ఎన్నికలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. సర్పంచుల పదవి కాలం పూర్తైన తరువాత మరి ఇప్పటి వరకు గ్రామాల్లో పంచాయతి సెక్రటరీలను నియమించారు. వాళ్ళు కూడా బిల్స్ పెట్టారు. ఆ పంచాయతీ సెక్రటరీ మరలా ట్రాన్స్‌ఫర్ అయి, ఇంకొక పంచాయతీ సెక్రటరీ వచ్చారు. మరి ఏ విధంగా ఎట్లా బిల్స్ ఇస్తారు అధ్యక్షా? ఏదేమైనా కూడా గ్రామ పంచాయతీలకు పూర్తిగా, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు పెండింగ్ బిల్స్ పూర్తిగా, తొందరలో చెల్లించాలని కోరుకుంటున్నాను. మాకు మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పూర్తిగా బిల్స్ చెల్లించాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి:- అధ్యక్షా, నమస్కారం. [1***]

1*** "Expunged as ordered by the Chair".

10.40 ఉ. **శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి**:- అధ్యక్షా, చాలా మంది గౌరవసభ్యులు మా సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు రావలసిన నిధుల గురించి మాట్లాడారు. ఇప్పటివరకు ఏ గ్రామానికి పోయినా కన్నీరు పెట్టుకుంటూ చాలా ఇబ్బందుల పాలై మాకు ఇన్ని సంవత్సరాలు అయినా కనీసం ఒక్క నయాపైసా రాలేదు, మేము రెండు, మూడు రూపాయలకు వడ్డీ చొప్పున బాకీలు తెచ్చుకున్నాము. ఇప్పటివరకు ఆ పేమెంట్ రాలేదని చెప్పి దీనాతిదీనంగా వాళ్ళు చివరికి పుస్తె, మెట్టెలు కూడా అమ్ముకునే పరిస్థితికి వచ్చారు. ఈనాడు మీ చాత కాని ప్రభుత్వం డబ్బులివ్వకుండా, ఇప్పటివరకు సంవత్సరంలో కనీసం నయాపైస కూడా ఇవ్వకుండా, ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం, అధికారం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వని ప్రభుత్వం ఏదైనా ఉందంటే, ఇప్పుడు ఈ ప్రభుత్వమే అధ్యక్షా.

ఇంకొక అంశం ఏమిటంటే.. సర్వశిక్షా అభియాన్‌కు చెందిన ఉద్యోగస్తులు గత 15 రోజుల నుండి సమ్మె చేస్తే, కనీసం దానిపై ఏ ఒక్క సభ్యుడు గానీ, అసెంబ్లీలో గాని, బయట గానీ మాట్లాడే పరిస్థితి లేదు. ఈరోజు ఇప్పటికైనా కళ్ళు తెరిచి..., ప్రత్యేకంగా మా దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నో రోడ్లు డామేజ్ అయ్యాయి. కనీసం ఒక్క రోడ్డుకు కూడా బ్యాలెన్స్ వర్క్ ఉన్న రోడ్డుకు కూడా కనీసం లక్షా, రెండు లక్షలు రూపాయలు కూడా ఇవ్వని పరిస్థితిలో ఉన్నదంటే ఎంత దౌర్భాగ్యమో ఇప్పటికైనా గుర్తించాలి. ఇంత ఎమర్జెన్సీగా కొన్ని రోడ్లల్లో యాక్సిడెంట్లు అయి కాళ్ళు, చేతులు ఇరిగి ఎంతో మంది చనిపోతున్నారు. ఎన్ని లేఖలు రాసినా, ఎంత మందితో మాట్లాడినా గాని, ఏ ఒక్క మంత్రి గాని, కలెక్టర్ గాని ఫోన్ కూడా లేపని పరిస్థితి ఉంది. సెక్రటరీల నుండి మొదలుకొని మంత్రులు గాని ఎవ్వరు కూడా స్పందించడం లేదు. ఒక ఆర్ అండ్ బి అధికారి గాని, పంచాయితీ అధికారి గాని, ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన వారు గాని, పీఆర్ గాని ఏ ఒక్క అధికారి కూడా ఈ విషయాలపై చర్చించడానికి రివ్యూ మీటింగ్ పెడితే కూడా రాని పరిస్థితిలో మీ ప్రభుత్వం ఉంది. చాలా కక్షపూరితమైన రాజకీయాలు చేస్తున్నారు. నిజంగా అలాంటి పరిస్థితి ఉంటే మా శాసనసభ్యులు మా పార్టీ వాళ్ళు ఉండడం మీకు ఇష్టం లేకపోతే చెప్పండి. దీనిపై కూడా మేము ఆలోచించుకుంటాము. కనీసం ప్రజలను నష్టపెట్టకండి, బాధపెట్టకండి. ఎన్నో సమస్యలున్నాయి. హాస్టళ్ళకు పోయినా, స్కూళ్లకు పోయినా రోడ్ల మీదకు పోయినా ఒక్క మూడు నాలుగు కరెంట్ స్తంభాలు ఇవ్వాల్సిన పరిస్థితి లేదు. ఏ ఊరికైనా డీడీలు కట్టి ఇప్పటివరకు దాదాపు మూడు నెలలు అవుతుంది. ట్రాన్స్‌ఫార్మర్లు గాని, బుడ్డీలు గాని, పోల్స్ గాని, వైర్లు గాని లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పుడు రైతులు మళ్ళీ యాసంగి పంట వేయాలి. నాట్లు వేసుకోవాలి. కనీసం ట్రాన్స్‌ఫార్మర్లు, రెండు మూడు కరెంటు పోల్స్ కావాలంటే ఇవ్వలేని పరిస్థితిలో మీ ప్రభుత్వం ఉంది.

మిస్టర్ స్పీకర్:- మంత్రి గారూ..

శ్రీమతి డి. అనసూయ:- అరే ఎటేటో పోయింది, ఇది జీరో అవర్ కాదు కదా అన్నా. కొంచెం అటు ఇటు మాట్లాడడానికి జీరో అవర్ కాదు. అధ్యక్షా, సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులకు సంబంధించి హరీష్ రావు గారు, రాజేశ్వర్ రెడ్డి గారు, వెంకట రమణా రెడ్డి గారు, కోవా లక్ష్మీ గారు, నాయిని రాజేందర్ రెడ్డి గారు, కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడడం జరిగింది. వారు చెప్పిన వివిధ అంశాలను చూస్తే, మేము అధికారంలో వచ్చిన తరువాత ఫిబ్రవరి నెలలో సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తైంది. ఆ తరువాత ఈ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి మేము ఎంతో, మాకంత రిజర్వేషన్ తీసుకురావాలని చెప్పి ఎలక్షన్లు జరగకపోవడం మూలంగా గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉన్న మాట వాస్తవం. అయితే, వచ్చిన పెండింగ్ బిల్లులన్నీ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చిన పెండింగ్ బిల్లులు (ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అంటూ నినదించారు.) అయితే ఈ బిల్లులు గత ఒకటి, రెండు సంవత్సరాల నుండి కాదు, 2014వ సంవత్సరం నుండి వచ్చిన పెండింగ్ బిల్స్ నా దగ్గర ఉన్నాయి. కావాలంటే వారికి ఆ స్టేట్‌మెంట్ కూడా ఇవ్వడం జరుగుతుంది అధ్యక్షా. అదే విధంగా వీరు వీరి హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా హరీష్ రావు గారే

ఉన్నారు. వారు ఇంత బాధ పడుతున్నారు. మీ చేతిలో ఉన్న పని. ఆ రోజు మీరు ఒక సంతకం పెట్టి ఉంటే అన్ని క్లియర్ అయ్యేవి. మేము అధికారంలో వచ్చాక సర్పంచ్‌లు లేరు, వారి పెండింగ్ బిల్లులు మా దగ్గర లేవు. అయినా కూడా మా ప్రభుత్వంలో ఇప్పటివరకు గ్రామ పంచాయితీల కోసం రూ.740 కోట్లను ఇవ్వడం జరిగింది. ఉపాధి హామీ కింద కూడా గతంలో జరిగిన పనులకు రూ.450 కోట్లు విడుదల చేయడమైంది. ఇంకా కొంత పెండింగ్ ఉన్నది వాస్తవం. కాకపోతే వారి హయాంలో చేసిన వారికి దాదాపుగా ఎన్ఆర్ఈజీసీ ద్వారా కూడా మేము క్లియర్ చేయడం జరిగింది. అలాగే ఎలక్షన్లు జరగకపోవడం, ఇతరత్రా ఆ నిధులు కొంత గ్రామాభివృద్ధి కోసం విడుదల చేయలేకపోయాము. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయలేదు. అది కూడా ఎఫెక్ట్ ఉంది.

అదేవిధంగా మన ఊరు-మన బడి గురించి కూడా మాట్లాడారు. 1100 కోట్ల రూపాయల పనులను గత ప్రభుత్వం చేస్తే మరి అవి 800 కోట్ల రూపాయల పెండింగ్ ఉన్న మాట వాస్తవం. ఇప్పుడు మేము అమ్మ ఆదర్శ పాఠశాలలతో పనులు చేయించడం జరుగుతోంది. కాబట్టి ఈ రోజు మా కోవాలక్ష్మీ గారు అన్నట్లుగా మేము చెల్లించమని అనలేదు. చెల్లిస్తాము, మీరు ఇచ్చిపోయిన వారసత్వం పెండింగ్ బిల్లులు, అప్పులు.. ఆర్థిక వ్యవస్థ బాగ లేదు కాబట్టి సర్దు బాటు చేస్తున్నాము. కొద్దిగా సమయం అడుగుతున్నాము. కాని, చెల్లించలేము అని అనలేదు. సాక్షాత్తు ఆనాటి ఆర్థిక మంత్రిగా ఉండి... ఈసారి చాలాసార్లు ఈ అంశంపై మాట్లాడుతున్నారు. ఆనాడు ఒక్క సంతకం పెట్టి ఉంటే ఆరు వందల కోట్లు ఆరోజే రిలీజ్ అయ్యేవి. కాని బీఆర్ఎస్ అంటే 'బకాయిల రాష్ట్ర సమితి' లాగా మాకు ఇచ్చిపోయారు. అదే వారసత్వంతో మేము చెల్లించలేని పరిస్థితి ఉంది. కాని, తప్పకుండా అందరికీ సంబంధించి సర్పంచ్‌లు ఉన్నారు. వారి బాధలు మాకు తెలుసు. మీ హయాంలో వారు ఆత్మహత్యలు చేసుకున్నారు. చాలామంది రకరకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి సకాలంలో రిలీజ్ చేసేందుకు సానుభూతితో ఉన్నాము. ఆర్థిక శాఖామాత్యులను వేదిక ద్వారా కోరుతున్నాము. మీ తరఫున కూడా మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెంబర్ 566..

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులైన శ్రీ టి. హరీష్ రావు గారు మరియు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు క్లారిఫికేషన్ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.)

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, స్పీకర్ గారికి సవినయంగా మనవి చేసేదేమంటే, సభ నడుపుతున్న తీరు పట్ల నా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. మొదటి ప్రశ్నలో నేను చేయి ఎత్తితే, మీరు సిగ్నెటరీ కాదు మీకు మైకు ఇవ్వమని అన్నారు. మూడవ ప్రశ్నలో సిగ్నెటరీ కాని వ్యక్తికి మీరు మైకు ఇచ్చారు. ఎందుకు ఇచ్చారని మేము అడగటం లేదు. సభా సాంప్రదాయాలు అందరికీ సమానంగా ఉండాలని సవినయంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే మా సీతక్క గారు నా పేరు తీసుకొని ఒక మాట అన్నారు. మీరు అప్పుడే నిధులు ఇచ్చి ఉంటే బాగుండేదని అన్నారు. Yes, మేము ఇచ్చాము. మా గౌరవ కేసీఆర్ గారి ఆదేశాల మేరకు పల్లె ప్రగతి క్రింద ప్రతి నెల రూ.275 కోట్లు మేము గ్రామ పంచాయతీలకు ఇచ్చాము. పల్లె ప్రగతి ప్రారంభమైన తరువాత రూ.3,300 కోట్లు ఇవ్వడం జరిగింది. ఒకవేళ మీరు ఆ పద్ధతిని కొనసాగించి ఉంటే, నెలా నెలా రూ.275 కోట్లు ఇచ్చి ఉంటే, ఇయ్యాల ఈ బకాయిలు ఉండేటివి కాదని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌ల పాలిట, పేద కాంట్రాక్టర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పాలిట ఈ హస్తం గుర్తు భస్మాసుర హస్తమై కూర్చున్నది. ఈనాడు వాళ్ళ ఉసురు పోసుకుంటున్నారు. దయచేసి మంత్రి గారిని నేను స్పష్టంగా అడిగాను. సంవత్సర కాలంలో మీరు క్లియర్ చేయలేదు. ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల రూపాయలను ఇచ్చారు. అందులో సగం ఇస్తే సర్పంచ్‌ల బిల్లులు క్లియర్ అవుతుండేవి. ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టంగా చెప్పమంటే త్వరలో ఇస్తాం, చూస్తాం, చేస్తామని అన్నారు. ఏడాది గడచినా కూడా చూస్తాం, చేస్తామనేటువంటి బాధ్యతారహితమైన సమాధానం మంత్రి

గారి దగ్గర నుండి వచ్చినందుకు ఈ సభ నుండి మా తీవ్ర నిరసన తెలియజేస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ సీనియర్ శాసన సభ్యులు హరీష్‌రావు గారు మాట్లాడుతూ, ప్రతి నెలా మేము రూ.275 కోట్లు రిలీజ్ చేశామన్నారు, అలా చేసిన తరువాత బకాయిలుంటాయా? మేము డిసెంబర్ నెలలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఫిబ్రవరి మాసంలో సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తైంది. ఒకవేళ ఉన్నా ఒక నెలకు బకాయిలు ఉండేవి. ఆయనేమో ఒక పక్షాన ప్రతి నెలా రూ.275 కోట్లు ఇచ్చామని చెప్పినప్పుడు, ఇంకా బకాయిలు ఎక్కడివి అధ్యక్షా? ఎక్కడైనా తీసుకొచ్చి పెట్టుకున్నారా అధ్యక్షా? వారి ప్రభుత్వ హయాంలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారు. వారు సమాధానం చెప్పాలి. ఈ రోజు మా గౌరవ పంచాయితీ రాజ్ శాఖ మంత్రివర్యులు చెప్పారు. వారి ప్రభుత్వం బకాయిలు మా నెత్తి మీద పెట్టారు. ఆ రోజు మేము తీసుకున్న వారసత్వాన్ని ఒకదాని తరువాత ఒకటి పూరించే ప్రయత్నం చేస్తున్నాము. ఈ రోజు కూడా సర్పంచ్‌లకు గాని, ఎంపిటీసీలకు, జడ్‌పీటీసీలకు సంబంధించి గత ప్రభుత్వం ఇవ్వకుండా పోయిన బకాయిలు ఒకటి తరువాత ఒకటి క్లియర్ చేసే కార్యక్రమాన్ని చేస్తున్న సందర్భాన్ని ఈ రోజు మరొకసారి గౌరవ సర్పంచులు, మాజీ సర్పంచులు మరియు ఇతర సభ్యులకు కూడా గమనించాలని మనవి చేస్తున్నాను.

సభలో చాలా మంది సీనియర్ శాసనసభ్యులు ఉన్నారు. క్వశ్చన్ అవర్‌కు సంబంధించి క్లారిఫికేషన్స్ ఉండవు. సభను ప్రక్క దారి పట్టించే కార్యక్రమాన్ని చేస్తున్నారు. సర్, గౌరవ శాసనసభాపతిగా మీరు ఆ స్థానంలో ఉండి, ఇంకేదైనా సమాధానం మాజీ సర్పంచులకు సంబంధించి అడుగుతారనుకుంటే సభను ప్రక్కదారి పట్టించి కేవలం రాజకీయా ఉద్దేశంతో వారి పరపతిని పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. క్వశ్చన్ అవర్‌లో క్లారిఫికేషన్స్‌కు సంబంధించి ఆలోచన చేయాలని దయచేసి స్పీకర్ గారిని కోరుతున్నాను.

10.50 ఉ.

ప్రశ్న నెం. 566 (4)

ముదిరెడ్డిపల్లి చెరువులో నీటి కాలుష్యం

శ్రీ అనిరుధ్ రెడ్డి జానంపల్లి:- గౌరవనీయులైన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) పోలేపల్లి ఎస్ఇజెడ్‌లోని అరబిందో ఫార్మా కంపెనీ ముదిరెడ్డిపల్లి చెరువులో కలుషిత జలాలను విడుదల చేస్తున్నందుకు పంటలు నష్టపోవడం, ప్రజలు ఇబ్బందిపడుతున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, ఇందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్య ఏమిటి?

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు సభలోనికి వచ్చారు)

పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు):- (అ) అవునండీ. కాలుష్య నియంత్రణ మండలి ఫిర్యాదులను స్వీకరించడమయింది.

ఆ) మెస్సర్స్ అమ్నీల్ ల్యాబ్స్, మెస్సర్స్ ఎపిఎల్ హెల్త్ కేర్, మెస్సర్స్ అరబిందో ఫార్మా, మెస్సర్స్ ఎవర్టోజెన్ ఇండియా వర్షపు నీటితోపాటుగా కాలుష్యాలను వ్యవసాయ భూములలో విడుదల చేస్తున్నారని తద్వారా తమ భూములు దెబ్బతింటున్నాయని, సదరు పరిశ్రమలపై చర్యను తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదులు అందాయి.

మూడు యూనిట్‌లు.. అంటే మెస్సర్స్ ఎపిఎల్ హెల్త్‌కేర్ లిమిటెడ్, యూనిట్-1, మెస్సర్స్ అరబిందో ఫార్మా లిమిటెడ్, యూనిట్-7, మెస్సర్స్ ఎపిఎల్ హెల్త్ కేర్ లిమిటెడ్, యూనిట్-3, టాబ్లెట్స్, క్యాప్సుల్స్, ఆయింట్‌మెంట్స్ మున్నగు ఆరెంజ్ కేటగిరి క్రిందికి వచ్చే

ఫార్మాసూటికల్ ఫార్ములేషన్ తయారీలో నిమగ్నమై మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల, మండలం, పోలేపల్లి గ్రామం, టిజిఐఐసి ఎస్ఇజెడ్‌లో నెలకొని ఉన్నాయి.

2019లోని ఓ.ఎ.నెం 189లో గౌరవ ఎన్‌జిటి ద్వారా నియమించబడిన జాయింట్ కమిటీతోపాటుగా కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు 30.10.2019 తేదీ నుండి 31.10.2019 తేదీ వరకు, 10.12.2019 తేదీ నుండి 12.12.2019 తేదీ వరకు ఈ ప్రాంతాన్ని తనిఖీ చేయడమయింది. తనిఖీ సమయంలో ఈ పరిశ్రమల పర్యవేక్షణ సమయంలో టిజిఐఐసి ఎస్ఇజెడ్ పోలేపల్లిలో నెలకొని ఉన్న ఏదేని పరిశ్రమల నుండి వాటి పరిసరాల నుండి శుద్ధి చేసిన లేదా శుద్ధి చేయని కాలుష్యాల విసర్జనను జాయింట్ కమిటీ గుర్తించలేదు. భూసారం కలుషితం కాలేదని కొన్ని సిఫారసులు చేస్తూ కమిటీ నివేదించింది. తదనుసారంగా, ప్రొఫెసర్లు ఉన్నట్టి సిఎఫ్ఇ / సిఎఫ్ఓ కమిటీ కూడా 2023, సెప్టెంబర్‌లో సదరు ప్రాంతాలను తనిఖీ చేసి కమిటీ చేసిన సిఫారసులను, సూచనలను పరిశ్రమలు పాటించాయని గుర్తించడమయింది. పరిశ్రమలు ఎటువంటి వ్యర్థాలను విసర్జించడం లేదని, వ్యర్థాల శుద్ధి, విసర్జన కోసం కాలుష్య నియంత్రణ మండలి అనుమతించినట్లుగా పరిశ్రమలు వ్యర్థాలను ఉమ్మడి వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్ (సిఇటిపి)కు తరలిస్తున్నాయి.

మండలి అధికారులు 19.09.2024 తేదీన, 26.10.2024 తేదీన ఇటీవలే ఈ ప్రాంతాన్ని తనిఖీ చేసి, పోలేపల్లి ఎస్ఇజెడ్‌లో నెలకొని ఉన్న ఫార్మాసుటికల్ ఫార్ములేషన్ యూనిట్‌ల నుండి ఎటువంటి వ్యర్థాల విసర్జనలు లేవని గుర్తించడమయింది.

శ్రీ జానంపల్లి అనిరుధ్ రెడ్డి:- మాట్లాడటానికి నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఒక చిన్న సబ్మిషన్ అధ్యక్షా. మొన్నటి వరకు లెజిస్లేచర్ వెబ్‌సైట్‌లో నా ప్రశ్న వేరేది ఉంటే అది మారిపోయింది. I am requesting, ఆ క్వశ్చన్ ఏంటంటే Contempt of Court cases on IAS and IPS Officers అనే ప్రశ్న మారిపోయి అరబిందో పొల్యూషన్‌కు సంబంధించిన ప్రశ్న వచ్చింది. I request, ఈ సెషన్‌లో ఆ ప్రశ్న సమయంలో కూడా నాకు మాట్లాడే అవకాశమివ్వాలని కోరుతున్నాను.

ఇంతకు ముందు పొల్యూషన్ గురించి గౌరవ మంత్రివర్యులు మాట్లాడారు. అధ్యక్షా, 2017వ సంవత్సరంలో వ్యవసాయ శాఖ ఈ పోలేపల్లి ఎస్ఈజడ్ (స్పెషల్ ఎకనామిక్ జోన్) చుట్టు ప్రక్కల ప్రాంతంలో పొల్యూషన్ వల్ల వ్యవసాయం చేయలేమని నివేదిక ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా 3వ సెషన్‌లో కూడా ఈ పొల్యూషన్ గురించి మాట్లాడాను. మాట్లాడిన తరువాత కూడా అధ్యక్షా, జూలై 31వ తేదీన మాట్లాడాను. దీనికి సంబంధించి ఆగస్టు 1వ తేదీ నాటి సాక్షి పేపర్‌లో వచ్చిన దాన్ని సభకు చూపించారు. (ఈ సందర్భంలో సభకు మరి కొన్ని పేపర్ కట్టింగ్స్‌ను చూపించారు) అరబిందో, అమ్నీల్ కంపెనీ నుండి అధ్యక్షా, విచ్చలవిడిగా మొత్తం పైప్ లైన్ల ద్వారా పొల్యూటెడ్ వాటర్ ముదిరెడ్డిపల్లి చెరువుకు విస్తరించింది మొత్తం ఫోటోస్‌తో సహా పేపర్‌లో వచ్చింది. అదే కాకుండా అక్టోబర్ 10వ తేదీన సాక్షి పేపర్‌లో, ఆగస్టు 24వ తేదీన ఆంధ్ర జ్యోతి పేపర్‌లో, ఆగస్టు 31వ తేదీ నాడు ఈనాడు పేపర్‌లో వచ్చాయి. (ఈ సందర్భంలో సభకు మరి కొన్ని పేపర్ కట్టింగ్స్‌ను చూపించారు) అంటే సెషన్‌లో మాట్లాడి పొల్యూషన్ వస్తుందని చెప్పిన తరువాత కూడా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు యాక్షనే తీసుకోవడం లేదు.

ఇదే కాకుండా మొన్న క్వశ్చన్ పెట్టిన తరువాత వారిందరికీ నోటీసులు పంపించడం జరిగింది. పొల్యూషన్ వస్తుందని రైతులు ఫోన్ చేస్తే పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో కంప్లెయింట్ ఇవ్వమని చెప్పడం జరిగింది. వాళ్ళు అక్టోబర్ 7వ తేదీనాడు కంప్లెయింట్ ఇస్తే, అప్పుడు వాళ్ళు వాటర్ వదలడం లైవ్‌లో నేను కూడా చూడడం జరిగింది. వాటర్ వదిలిన తరువాత కంప్లెయింట్ ఇస్తే పి.సి.బి అధికారులు అక్టోబర్ 26వ తేదీ నాడు వచ్చారు. అంటే అంతా ఆగిపోయిన తరువాత, సర్దుకున్న తరువాత అక్టోబర్ 26వ తేదీ నాడు వచ్చారు. మరలా నేను క్వశ్చన్ పెట్టాను కాబట్టి ఈ నెల 11వ తేదీ నాడు రైతులను పిలిచారు. రైతులు

పాపం కిరాయిలు పెట్టుకొని సనత్‌నగర్‌లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు వెళితే, వారిని మూడు గంటలు కూర్చోబెట్టి వారికి సిసి కెమెరాలు పెట్టమని చెప్పారు. సిసి కెమెరాలు పెడితే ఏమి వస్తుంది అధ్యక్షా. మొత్తం చుట్టుపక్కల రైతులు వ్యవసాయమే చేసుకోలేకపోతున్నారు, నష్టపరిహారం కట్టి ఇవ్వాలి.

ఇంకొక విషయం అధ్యక్షా. ఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కరెక్ట్‌గా నార్మ్స్ ఇంప్లిమెంట్ చేస్తే ఖచ్చితంగా పొల్యూషన్ రాదు అధ్యక్షా. 90 శాతం ఇంప్లిమెంట్ చేసినా గానీ పొల్యూషన్ రాదు అధ్యక్షా. రైతులు ఫార్మా కంపెనీలంటే పొల్యూషన్ వస్తుందని భయపడుతున్నారు అధ్యక్షా. గత పది సంవత్సరాల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు యాక్షనే తీసుకోలేదు. నేను కూడా కోర్టుకు వెళ్ళాను. రెడ్ కేటగిరి జోన్‌లో ఉన్న ఇండస్ట్రీస్ ఒక కిలోమీటర్ లోపుల ఉంటే షిఫ్ట్ చేయాలంటే గత చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్ గారు రెండు సంవత్సరాల్లో షిఫ్ట్ చేస్తామని ఎన్‌జిటికి ఇన్ఫర్మేషన్ ఇచ్చినా గానీ ఈరోజుకి అలాంటి ఫ్యాక్టరీలు షిఫ్ట్ చేయలేదు. ఖచ్చితంగా పొల్యూషన్ బోర్డు యాక్షన్ తీసుకోవాలని నేను కోరుకుంటూ ఈ రైతులకు మా ముదిరాజ్ బిడ్డలకు కూడా నష్టపరిహారం కట్టి ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అనిరుధ్ రెడ్డి గారు అక్టోబర్ 26వ తేది, మరియు ఆగస్టు, 2024 అరబిందో ఫార్మా మరియు అమ్నీల్ ల్యాబ్స్‌కు సంబంధించిన అంశాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన నివేదికను మరొకసారి మేము కూడా కోరుతాము. అలాగే కాలుష్యానికి సంబంధించి ఎక్కడైనా పిసిబి నార్మ్స్‌కు వ్యతిరేకంగా, పరిశ్రమలకు సంబంధించిన వారి డిశ్చార్జ్ ఏదైతే ఉంటుందో, effluents treatmentకు సంబంధించి ఎక్కడైనా ఇబ్బంది జరిగినా కానీ వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని సభ్యులకు తెలియజేస్తున్నాను. పిసిబి నార్మ్స్ పూర్తి స్థాయిలో ఇంప్లిమెంట్ చేయాలని మా ప్రయత్నాలు జరుగుతున్నాయి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సంబంధించిన 2023లో అధికారుల ఎన్‌జిటి నివేదిక ప్రవేశపెట్టినప్పుడు ఎక్కడా కూడా ఈ పరిశ్రమల నుంచి డిశ్చార్జ్ కావడం లేదని, వ్యర్థ విస్తరణ జరగడం లేదని చెప్పడం జరిగింది. అయినా గానీ ఈ రోజు గౌరవ సభ్యులు చెబుతున్న అంశాలను దృష్టిలో పెట్టుకొని మరొకసారి వ్యవసాయ అధికారులను కూడా నివేదిక కోరుతాము. దీని వల్ల ఎక్కడెక్కడైతే వ్యవసాయానికి సంబంధించిన భూములు నష్టపోతున్నారో, పిసిబికి సంబంధించిన నార్మ్స్ ఎక్కడైతే ఇంప్లిమెంట్ కావడం లేదో తప్పకుండా మరొకసారి మేము దాన్ని పరిశీలించే కార్యాచరణ తీసుకుంటామని గౌరవ సభ్యులకు మరొకసారి reassure చేస్తున్నాను.

ప్రశ్న నెం. 548 (5)

రాష్ట్రంలో నూతన టి.జి.ఐ.ఐ.సి పార్కుల ఏర్పాటు

శ్రీ కాటిపల్లి వెంకట రమణారెడ్డి:- గౌరవనీయులైన పరిశ్రమల, వాణిజ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో కొత్త టిజిఐఐసి పార్కులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఉద్దేశిస్తున్న ప్రదేశాలు ఏవి;

ఆ) అట్టి ప్రదేశాలలో లభ్యంగా ఉన్న ప్రభుత్వ భూమి విస్తీర్ణం, సేకరించాలని ఉద్దేశిస్తున్న భూమి విస్తీర్ణం ఎంత;

ఇ) వివరాలేమిటి?

పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ డి. శ్రీధర్ బాబు):- అ) తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, తెలంగాణలో కొత్త పారిశ్రామిక పార్కుల ఏర్పాటు కోసం తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయ సంస్థ (టిజిఐఐసి) తెలంగాణ రాష్ట్రంలో 35 ప్రదేశాలకు వర్తింపచేస్తూ 13,741.00 ఎకరాల భూమిని గుర్తించింది.

ఆ) పారిశ్రామిక పార్కుల ఏర్పాటు నిమిత్తం గుర్తించిన ప్రదేశాలలో 13,741 ఎకరాల విస్తీర్ణం గల భూమిని గుర్తించడం జరిగింది. ఇందులో 2,388.00 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా, 7,638.00 ఎకరాల

ప్రభుత్వ అసైన్డ్ భూమి, 3,765.00 ఎకరాలు పట్టా భూమిని తగిన ప్రక్రియను చేపట్టడం ద్వారా సేకరించాలని ప్రతిపాదించడమయింది.

ఇ) పై ప్రదేశాలలో, రెవెన్యూ అధికారుల నుండి భూమిని భౌతికంగా స్వాధీనం చేసుకున్న తరువాత, లేఅవుట్‌ను తయారు చేసి, అవసరమైన అనుమతులన్నింటిని పొంది తరువాత పారిశ్రామిక పార్కు ఏర్పాటు నిమిత్తం అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను తీసుకోవడమవుతుంది.

11.00 ఉ. **శ్రీ కాటిపల్లి వెంకట రమణా రెడ్డి:-** అధ్యక్షా, నేను ఎ.బి.సి.డి.ఇ.ఎఫ్ ప్రశ్నలు ఇస్తే మీరు రెండు మూడు పెట్టేసి మిగతా ప్రశ్నలు కట్‌చేశారు. అంటే మీరు ఏదంటే అది తీసుకుంటారా ? లేక మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తారా అనేది చెప్పాలి. నేను అడిగేదొకటి మీరు చెప్పేదొకటి. ఎందుకంటే నేనడిగిన ప్రశ్నలలో మూడు, నాలుగు చెప్పేసి అవేవో అయిపోయినట్లుగా మాట్లాడుతున్నారు. నేను టీ.జి.ఐ.ఐ.సి ద్వారా గత ప్రభుత్వంలోగానీ, ఎప్పుడైనా సరే ఇప్పటివరకు ఉన్నటువంటి పార్క్‌లు ఎన్ని? దాంట్లో ఏ ఏ యూనిట్లకు మీరు అలాట్‌మెంట్ చేశారు, ప్రొడక్షన్ ఏ యూనిట్లు స్టార్ట్ చేశాయి, ఏ ప్రొడక్షన్ మొదలు పెట్టలేదు, ప్రొడక్షన్ స్టార్ట్ చేయని యూనిట్ల స్థలాలను తిరిగి ప్రభుత్వం రూల్స్ ప్రకారం స్వాధీనం చేసుకోవచ్చు కదా మరి రూల్స్ ప్రకారం స్వాధీనం చేసుకున్నాయా ? మరి మీ ప్రభుత్వం ఏం చేసిందని నేను ఈవిధంగా ఎనిమిది ప్రశ్నలు పెడితే దానికి మంత్రిగారు సమాధానంగా.. మేము మూడు వేల ఎకరాలు తీసుకున్నాము, కొత్త పార్కులు చేస్తున్నామని చెప్పారు. గతంలో నేను పెట్టిన ప్రశ్నలకు మీరు పూర్తి స్థాయిలో సమాధానం ఇవ్వలేదని నేను మీద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. నేను ఇచ్చిన ప్రశ్న నా చేతిలోనే ఉంది కాబట్టి మీరు ఇచ్చిన సమాధానం ఇదైతే సరియైనది కాదని నేను అంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, మా డిపార్టుమెంట్‌కు సంబంధించి ప్రశ్న ఏవిధంగా వచ్చిందో దాని ప్రకారం సమాధానం ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులకు నేను లెజిస్లేటివ్ మినిస్టరుగా తెలియజేస్తున్నాను. మీరు ప్రశ్న అడుగుతున్న సందర్భంలో పది అంశాలను మీరు దాంట్లో పెడితే, లెజిస్లేచర్ డిపార్టుమెంటుకు సంబంధించిన వాళ్లు వాటన్నింటినీ కూడా క్లబ్ చేసి సారాంశంగా మూడు నాలుగు క్లాజులను తయారుచేసినపుడు వాటికి సమాధానం ఇవ్వడం జరుగుతుంది. ఆ ప్రక్రియలో ఎక్కడైనా మిస్ కావొచ్చు, రెండవ అంశం ఏంటంటే మీరు ఇంకో రీతిలో రండి ప్రశ్నకు సమాధానం చెబుతాము. మా డిపార్టుమెంటుకు సంబంధించి ప్రశ్న ఏవిధంగా వచ్చిందో దానికి సమాధానం ఇవ్వడం జరిగింది. కాబట్టి పది అంశాలు ఒకటే ప్రశ్నలో ఉండడం జరిగింది కావొచ్చు దాన్ని కూడా మేము పరిశీలన చేస్తాము, ఆప్రక్రియలో కూడా చేపట్టడం జరుగుతుంది. మీరు అడిగిన ప్రశ్నలకు మాకున్నంత సమాచారం మేరకు సమాధానం తప్పకుండా చెబుతాము. ఆ ప్రశ్నలకు సంబంధించిన అంశాలకు సంబంధించి ఎన్ని పార్కులున్నాయి, ఆ పార్కులలో ఎంతమంది ప్రొడక్షన్ చేస్తున్నారు, ఎవరైతే ప్రొడక్షన్ తీయడం లేదో వారి సమాచారంకు సంబంధించిన వివరాలు పూర్తి స్థాయిలో గౌరవ సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ కాటిపల్లి వెంకటరమణా రెడ్డి:- అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నలు గౌరవ మంత్రిగారు అన్నట్లు తిరిగి తిరిగి ఒకే ప్రశ్నను మూడు నాలుగింటిలో విశదీకరించి,లేకుంటే కలిపి నేను చెప్పలేదు. నేను ఒకే రకంగా ఒక్కొక్క ప్రశ్నను విడి విడిగా అడిగాను. అడిగిన ప్రశ్నలో ఏదైతే ఉందో అది రెండవ ప్రశ్నలో తిరిగి రాలేదు. కావాలంటే నన్ను చదువమంటే చదువుతాను, లేదంటే నేను ఇక్కడ సబ్‌మిట్ చేశాను కాబట్టి నా ప్రశ్న మీదగ్గర ఉంది. నేను ఎనభై ప్రశ్నలు ఇచ్చాను. అందులోనుంచి ఒక్కటి పెట్టారు, సంతోషం. నేను కాదని అనడం లేదు. కానీ ఈ సమాధానం పూర్తిగా మీకు అనుకూలంగా ఉంది. మీకు అవసరమున్నదే, మీరు చేస్తున్న కొత్త పనిని మాత్రమే చెప్పారు. నేను కొత్తది మొదటి ప్రశ్నగా అడిగాను కానీ పాతది ప్రతీది అడిగాము. టి.జీ.ఐ.ఐ.సిలో ఉన్నటువంటి పార్కులు, అలాట్‌మెంట్ యూనిట్లు,

ఇండస్ట్రియల్స్, ఏది ప్రొడక్షన్, అలాట్‌మెంట్ కాకుంటే దాన్నిచేయని వాళ్లు, అలాట్‌మెంట్ అయిన తరువాత ప్రొడక్షన్ కాకుండా ఇండస్ట్రీ అలాగే ఉన్న, ఆ సిక్ అయిన ఇండస్ట్రీస్ వివరాలు తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుందా లేదా అని వివరాలు అడగవలసిన అవసరం ఉంది కాబట్టి అడిగాము. మీరు సమాధానం నాకు పంపిస్తామంటున్నారు, నాకు సంతోషం.

కానీ ఒక శాసనసభ వేదికగా ప్రజలు ప్రతీ ఇండస్ట్రీని ఏం చేస్తున్నారు, తెలంగాణలో ఎలాంటి నిర్వహణ జరుగుతోంది, దీంట్లో ఏవైనా ఇబ్బందులు జరుగుతున్నాయా, అలాట్‌మెంట్ అయిన తరువాత దాన్ని తిరిగి చేయకుండా అమ్ముకోవడం లాంటివేవైనా జరుగుతున్నాయా, ప్రొడక్షన్ లేకుండా చేస్తున్నారా, ఏదైతే శాంక్షన్ చేశారో అది కాకుండా ఇల్లీగల్ ఎంక్రోచ్‌మెంట్ చేస్తున్నారా, అనేది పూర్తి స్థాయిలో సమాధానం తెలుసుకోవాలనుకుంటారు కాబట్టి నేను ప్రశ్న అడిగాను. కానీ మీరేం అంటున్నారు, మూడువేల ఐదొందల ఎకరాలు శాంక్షన్ చేశామంటున్నారు, సంతోషం. కొత్తగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజాపాలనలో మీరు చేస్తున్న పనులకు, కార్యక్రమాలకు నా మద్దతు తెలుపుతాను కాదని అనడం లేదు. మూడువేల ఐదొందల ఎకరాలు తీసుకున్నారు. దాంట్లో పట్టాభూమి, అసైన్డ్ భూమి ఎంత ఉందని మీరు మాట్లాడినా నేను దానికి అభ్యంతరం చేయడం లేదు, దానికి సంతోషమే. కొత్త న్యూ ఎంట్రపెన్యూర్స్ వస్తారు, కొత్త వాళ్లకు మీరు భవిష్యత్తు ఇస్తారు, సంతోషమే. కానీ ప్రజల నుండి సేకరించిన, రైతుల నుండి సేకరించిన, భూములలో సెజ్‌లు పెట్టి,పార్కులు తయారు చేసి , ఇవాళ తిరిగి పారిశ్రామికవేత్తలకు ఆ భూములు అంటకట్టిన తరువాత, ప్రొడక్షన్ చేయకుండా దాన్ని కొల్లేటరల్ పెట్టి దాన్ని మీద లోన్‌లు తీసుకొని తిరిగి దాన్ని సిక్ చేసి, ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. మరి ఇక్కడున్న ప్రభుత్వం ఏం చేస్తుంది, అధికారులు ఏం చేస్తున్నారనేది సూటిగా నా ప్రశ్న. లోతుగా మాట్లాడితే ఇవన్నీ ప్రశ్నలు..ఇండస్ట్రీస్ ఎన్ని ఉన్నాయి, ఏం అలాట్ చేసారని అడిగితే, మీరు సంఖ్య చెప్పండి. మూడువేల పార్కులన్నారు, పదివేల పార్కులున్నాయి, యాభై వేల ఎకరాలున్నాయి. అందులో ఐదువేల యూనిట్లు ఇచ్చాము, అందులో మూడువేలు రన్ అవుతున్నాయి, రెండు రన్ అవడం లేదని ఏదో ఒకటి సమాధానమైతే మీ ప్రభుత్వం చెప్పాలి కదా? అధికారులు కూడా ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా? అధ్యక్షా, నేను పూర్తి సమాధానం కోసం వేచి ఉంటాను. హుందాతనంగానే ఉండాలని కోరుకుంటున్నాను కాబట్టి మీరు ఇచ్చే సమాధానం కోసం ఎదురు చూస్తుంటాను కానీ దానికి మూడువందల రోజులు పట్టింది ఈ సమాధానం కోసం మరొక మూడొందల రోజులు ఎదురు చూసే ఓపిక లేదు. కాబట్టి ఈ శాసనసభ సమావేశాలు ముగిసే లోపు దానికి గౌరవ మంత్రివర్యులు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, చాలా సంతోషం. మేము కూడా అదే ప్రస్తావనలో ఉన్నాము. ఈరోజు ఎక్కడైతే మొదటి నుండి కూడ ఇండస్ట్రియల్ పాలసీ వచ్చిందో ముప్పై, నలభై సంవత్సరాల నుండి ఏ ప్రాంతంలో అయితే ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసుకొని భూములు కేటాయింపులు జరిగినాయో, ఏ పర్పస్‌తో భూములు కేటాయింపులు చేయడం జరిగిందో, ఆ పర్పస్‌కు అనుగుణంగా అక్కడ యూనిట్స్ ఉంటున్నాయా లేదా, లేకుంటే ఇతర పర్పస్‌కు భూములను ఉపయోగిస్తున్నారా ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు అసలు భూమి ప్రొడక్షన్‌పరంగా ఉపయోగిస్తూ ముందుకు నడుస్తున్నారా లేదా అనే దానిపైన ఒక కమిటీ వేయడం జరిగింది. మేము కొన్ని సందర్భాలలో ఈ రోజు చూస్తున్నాము, ఒక పర్పస్ గురించి తీసుకొని ఇంకొక దానికి ఉపయోగించే ప్రయత్నం చేసే సందర్భాలున్నాయి. తప్పక అన్ని విషయాలలో సమాచారం అందచేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులడిగిన ప్రతి అంశం, ఏ,ఏ పార్కుకు సంబంధించి ఫలానా పార్కు పేరు మీద అలాట్‌మెంట్ జరిగింది, ఆపార్కులో ఫలానా కంపెనీకి సంబంధించిన ప్రొడక్షన్ జరుగుతోందా లేదా అని, లేని పక్షంలో ప్రభుత్వం తిరిగి వారి ఆధీనంలోకి తీసుకొని వేరే ఇతరులకు కేటాయించే కార్యచరణ తీసుకుంటుంది. పూర్తి సమాచారం గౌరవ

సభ్యులు వెంకటరమణారెడ్డి గారికి అందజేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- వెంకటరమణారెడ్డి గారూ, క్లాజెస్ ఎక్కువగా ఉండి ఉంటే, వాటిని ఎడిట్ చేసి ప్రశ్నలు రూపొందించడం జరుగుతుంది.

11.10 ఉ. **శ్రీ కాటిపల్లి వెంకటరమణా రెడ్డి**:- అధ్యక్షా, కమిటీ వేశామని గౌరవ మంత్రివర్యులు చెప్పారు. కమిటీలో సభ్యులు ఎవరెవరు ఉన్నారు? ఎంక్వైరీకి ఎన్నిరోజులు తీసుకున్నారు? ఎంక్వైరీ ఎన్ని రోజుల్లో ముగుస్తుంది? వీటికి ప్రభుత్వం సమాధానం తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బా బు:- అధ్యక్షా, పరిశ్రమల శాఖ డైరెక్టర్ గారైన శ్రీ మల్సూరి గారి అధ్యక్షతన, ED, TGIIC సభ్యులుగా, అదేవిధంగా IICకి సంబంధించిన మరొకరు సభ్యులుగా కమిటీని అక్టోబర్ మాసంలో కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. ఈ క్రమేణా ఫిబ్రవరి మాసం వరకు పూర్తిస్థాయిలో లిస్ట్ ఇవ్వడం జరుగుతుంది. ఈరోజు సూక్ష్మంగా ప్రతి యొక్క పరిశ్రమకు సంబంధించిన అంశాలను కూడా సభ దృష్టికి, సభ్యుల దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

ప్రశ్న నెం. 402(6)

రాష్ట్రంలో పర్యాటకానికి ప్రోత్సాహం

సర్వశ్రీ బాలు నాయక్ నేనావత్, చిక్కుడు వంశీ కృష్ణ, జాటోత్ రామ్ చందర్ నాయక్:- గౌరవనీయులైన మద్యనిషేధ, ఆబ్కారీ & పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) టెంపుల్ టూరిజం, ఎకో–టూరిజం, హెల్త్ టూరిజం అనే మూడు వినూత్న పాలసీలను ప్రవేశపెట్టాలని, రాష్ట్రంలో పర్యాటకాన్ని పెంపొందించడానికి హైదరాబాద్ దగ్గరలో ఒక కొత్త జూలాజికల్ పార్కును ఏర్పాటు చేయాలని ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఇ) హైదరాబాద్ దగ్గరలో రాష్ట్ర ప్రభుత్వం ఏ ప్రదేశంలో కొత్త జూలాజికల్ పార్కును ఏర్పాటు చేస్తున్నది.

ఈ) ఎప్పటిలోగా దానిని ఏర్పాటు చేయడమవుతుంది ?

మద్యనిషేధ, ఆబ్కారీ & పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- (అ) అవునండీ. దేవాలయ/ఆధ్యాత్మిక పర్యాటకం, ఎకో– టూరిజం, ఆరోగ్య / వెల్‌నెస్ టూరిజంలపై ఎక్కువ ప్రాధాన్యత నిస్తూ, తెలంగాణ పర్యాటక విధానాన్ని (2025–30) రూపొందించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది. పాలసీ రూపకల్పన పూర్తయ్యే దశలో ఉంది.

ఆ) హైదరాబాద్ దగ్గరలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్న కొత్త జూలాజికల్ పార్కు రూపకల్పన దశలో ఉంది.

ఇ) ఈ ప్రతిపాదన రూపకల్పన దశలో ఉన్నందున, ఏర్పాటు చేసే ప్రదేశం ఇంకా ఖరారు కాలేదు.

ఈ) ఈ ప్రతిపాదన రూపకల్పన దశలో ఉన్నందున, కాలపరిమితి ఇంకా ఖరారు కాలేదు.

శ్రీ నేనావత్ బాలూనాయక్:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు పర్యాటకరంగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని చెప్పినందుకు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాలు పర్యాటకరంగానికి అనుకూలంగా ఉన్నటువంటి ప్రాంతాలున్నాయి. ఆ ప్రాంతాలని అభివృద్ధి చేస్తే మన రాష్ట్రం యొక్క సంపద పెరుగుతుంది. అదేవిధంగా పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇచ్చిన వాళ్లమవుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, హైదరాబాద్‌లో ఒకే ఒక జూపార్క్ ఉన్న విషయం మనందరికీ తెలుసు. దానిని మనం చూశాం,

మన పిల్లలు చూశారు. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు హైదరాబాద్‌లో జూలాజికల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేయడం చాలా అభినందనీయం. అందుకు రాష్ట్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో, మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నా నియోజకవర్గంలోని పర్యాటకరంగానికి సంబంధించి వెనుకకు పోతే నాగార్జున సాగర్ ఉంటుంది. బ్యాక్ వాటర్ ప్రాంతంలో మా దేవరకొండ నియోజకవర్గం మొత్తంగా ఉంటుంది. నా నియోజకవర్గంలోని దేవరకొండ పట్టణంలో సుమారుగా 13వ శతాబ్దంలో నిర్మించినటువంటి గిరి దుర్గం అనేటువంటి ఒక పెద్ద ప్రాంతం ఉంది. వాటిని రేచెర్ల పద్మానాయక్ రాజు గారు పరిపాలించినటువంటి దుర్గం అది. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం వల్ల నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వెళ్లే దారిలో ఆ ప్రాంతమంతా మంచి పర్యాటక ప్రాంతం అవుతుంది. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి కొండ చుట్టు ఏడు కొండలు ఎలా అయితే ఉన్నాయో, అదేవిధంగా ఈ గిరి దుర్గం చుట్టూ కూడా ఏడుకొండలతో ప్రహరీగా ఉన్నటువంటి ప్రాంతం ఈ ప్రాంతం. కాబట్టి, దీనిని మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

దేవరకొండ గ్రామానికి దేవరకొండ అనే పేరు ఎలా వచ్చిందంటే, ప్రతి కొండపైన దేవాలయాలు ఉన్నాయి. అంతకుముందు దేవరకొండకి దేవతల కొండ అనే పేరు ఉండేది. అదే దేవరకొండగా మార్పు చేయబడినది. అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్‌టిసి బస్ పైన ఆ సంస్థకు సంబంధించిన లోగో ఉండేది. ఆ లోగోలో కలశం గుర్తు ఉండేది. ఆ గుర్తు మా దేవరకొండ ప్రాంతానికి సంబంధించినది. అందుకని మా ప్రాంతం అంత ప్రసిద్ధిగాంచిందని తెలియజేస్తున్నాను. కాబట్టి, మా ప్రాంతాన్ని పర్యాటకరంగంగా గుర్తించి అభివృద్ధి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దేవరకొండ ప్రాంతంలోని వైజాగ్ కాలనీకి శని, ఆది వారాల్లో కనీసం 10వేల మంది పర్యాటకులు హైదరాబాద్ మరియు వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారు. దాని పక్కనే గాజుపేట అనే ప్రాంతంలో అనేకమైన గుహలున్నాయి. అదేవిధంగా దేవరచర్ల అనే గ్రామంలో ఒక శివాలయం ఉంది. దానిని మనం నిర్మించింది అయితే కాదు, దానిని ఎప్పుడో మన తాతల కాలం నాడు నిర్మించినటువంటిది. అక్కడ 365 రోజులు నీరు ప్రవహించి శివుడి మీద పడుతుంటుంది. అటువంటి దేవాలయాల ప్రాంతాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

గౌరవ పర్యాటక మంత్రివర్యుల నియోజకవర్గం, మాదీ పక్క పక్క ప్రాంతమే. ఈ పర్యాటకరంగానికి సంబంధించి మంత్రివర్యులు అటుపక్క అచ్చంపేట అంతా తిరిగి వచ్చారు. అక్కడ ఏలేశ్వరం అనే ప్రాంతం ఉంది. దాని గురించి నా సహచర సభ్యుడైన శ్రీ జయవీర్ గారికి కూడా తెలుసు. అక్కడ కూడా ఒక శివాలయం ఉంది. దానిని నేనైతే ఇప్పటివరకు పర్యటించలేదు. కానీ, ఆ శివాలయాన్ని చూడటానికి అనేకమంది పడవల్లో పర్యటిస్తుంటారు. కాబట్టి, మా ఈ ప్రాంతానంతా పర్యాటకరంగంగా అభివృద్ది చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే వైజాగ్ కాలనీలో గతంలో ఎకో టూరిజాన్ని తీసుకురావడం జరిగింది. ఎందుచేత ఆ ఎకో టూరిజం ముందుకు వెళ్లడం లేదో గౌరవ మంత్రివర్యులు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. జయవీర్ :- అధ్యక్షా, హైదరాబాద్‌కి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి నాగార్జున సాగర్ నియోజకవర్గం నా నియోజకవర్గం అధ్యక్షా. ఆ ప్రాంతం ఎప్పటినుండో పర్యాటక రంగానికి కేంద్రంగా ఉన్నటువంటి విషయం మనందరికి తెలిసినదే. గతంలో కేంద్రమంత్రి శ్రీ జైపాల్ రెడ్డి సహకారంతో, అప్పట్లో మంత్రివర్యులుగా పని చేసినటువంటి జానారెడ్డి గారు కూడా ఆ ప్రాంతాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధిపరచేందుకు ఎంతో కష్టపడ్డారు. అప్పట్లో బుద్ధవనం ప్రాజెక్ట్ రైట్‌బ్యాంక్‌కు వెళుతున్నా కూడా తెలంగాణ కిందకు తెచ్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణకు కేటాయించుకోవడం జరిగింది.

దాని కొరకు దగ్గర, దగ్గర 274 ఎకరాల అటవీ ప్రాంత భూమిని తీసుకొని ఆ బుద్ధ వనాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఇప్పటికే గొప్పగా అభివృద్ధి చేసుకున్నప్పటికీ, అక్కడ ఒక 5 స్టార్ హోటల్ మరియు కన్వెన్షన్ సెంటర్ లాంటిది వస్తే అక్కడున్నటువంటి లోకల్స్‌కు ఉపాధితోపాటు పర్యాటక రంగానికి మంచి నిధులు వచ్చే అవకాశం ఉంది. ఈ అంశాన్ని పరిశీలించేందుకు మంత్రివర్యులు ఇప్పటికే రెండు సార్లు మా ప్రాంతాన్ని పర్యటించడం జరిగింది. వారు తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటారనే నమ్మకం ఉంది. అందుకు సంబంధించి ప్రతిపాదనలు కూడా తయారు చేస్తున్నట్లుగా మంత్రివర్యులు చెప్పడం జరిగింది.

జూపార్క్ అంశాన్ని కూడా గౌరవ సభ్యులు బాలూనాయక్ గారు ప్రస్తావించడం జరిగింది. హైదరాబాద్‌లోని జూపార్క్‌కి ఎన్నో ఫెసిలిటీస్ ఉన్నాయి. అదేవిధంగా వివిధ ప్రాంతాల్లో మినీ జూపార్క్స్‌ని తయారు చేసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. నాగార్జున సాగర్‌లో ఒక మినీ జూపార్క్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో మరో కొన్ని మినీ జూపార్క్స్‌ని ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

11.20 ఉ. అదేవిధంగా ఇప్పుడు నాగార్జునసాగర్‌లో చాలా ఏళ్ళ నుంచి ఉన్నటువంటి విజయవిహార్ హరిత హోటల్‌లో కేవలం 38 రూములే ఉన్నాయి. ప్రతి శుక్రవారం, శనివారం, ఆదివారాలలో వందశాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్న ఈ హోటల్ రెనోవేషన్‌కి ఇప్పటికే రూ.5 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది. కానీ, దాన్ని పూర్తిగా రెనోవేట్ చేసేందుకు ఈ నిధులు సరిపోవు. ఇంకా ఎక్కువ నిధులు కేటాయిస్తే, నాగార్జునసాగర్‌ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చు. అందుకు తగినవిధంగా గౌరవ మంత్రివర్యులు చర్యలు తీసుకుంటారనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు, అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు, జాటోత్ రామ్‌చందర్ నాయక్ గారూ..

డా. జాటోత్ రామ్‌చందర్ నాయక్:- అధ్యక్షా, ధన్యవాదాలు. ప్రపంచంలో కొన్ని దేశాలు కేవలం టూరిజం ద్వారానే వారి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకున్న పరిస్థితులను మనం చూస్తున్నాం. మన తెలంగాణ రాష్ట్రంలో కూడా చారిత్రాత్మక కట్టడాలు, గుళ్ళు, గోపురాలు, వివిధ పర్యాటక కేంద్రాలున్నాయి. వాటిని అభివృద్ధి చేస్తే మన దేశంలో మన రాష్ట్రం కూడా ముందడుగు వేసే పరిస్థితి కనబడుతోంది.

కానీ, గత ప్రభుత్వ హయాంలో టూరిజం భవనాలు గానీ, పర్యాటక కేంద్రాలు గానీ నిర్లక్ష్యానికి గురైనాయి. ముఖ్యంగా మా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాకతీయుల కట్టడాలు, కోట, పాలకుర్తి సోమనాథుడి దేవాలయం, ప్రసిద్ధిగాంచిన కురువి వీరభద్రుడి శివాలయం, భద్రకాళీ సమేత వీర భద్రుడి ఆలయం, మాకుల వేంకటేశ్వరస్వామి ఆలయం, నరసింహులపేట వేంకటేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ప్రక్కనే పాకాల చెరువు, భీముని పాదం లాంటి జలపాతాలున్న వరంగల్ ప్రాంతాన్ని ఎలాంటి టూరిజం అభివృద్ధికి నోచుకోకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. మా గిరిజన నాయకులు ప్రాతినిథ్యం వహిస్తున్న మహబూబాబాద్‌ను కేవలం జిల్లాగా ప్రకటించి వదిలేశారు. గిరిజన నాయకులని వారు ఎప్పుడూ కలుసుకోవడానికి కూడా అవకాశమిచ్చినట్లు కనబడలేదు. కేవలం కేసీఆర్ గారు కాలువెుక్కించుకోవడానికి పనికొచ్చినగానీ...

(బీఆర్ఎస్ సభ్యుల అభ్యంతరాలతో సభకు అంతరాయం)

అభివృద్ధి కోసం చెప్పుకోవడానికి కూడా వారికి అవకాశమివ్వలేదు. అదేవిధంగా కందికొండ కందగిరి పర్వతం... గతంలో యువ నాయకులని కూడా, మా సత్యవతి రాథోడ్ గారినీ, తక్కెళ్ళపల్లి రవీందర్ రావు గారినీ, కొంత మందిని ఆ గుట్ట మీదకు ఎక్కించి, దీన్ని పర్యాటక కేంద్రంగా మారుస్తామని మాటిచ్చారు. కానీ, పట్టించుకోలేదు. కానీ మన ప్రభుత్వం ఇటు హైదరాబాద్ టూరిజంని అభివృద్ధి చేస్తూనే, ఓరుగల్లు ప్రాంతాన్ని కూడా పర్యాటక కేంద్రంగా

అభివృద్ధి చెందేట్లుగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, టీఆర్ఎస్ నాయకులు ఏది అన్నా అరుచుడు మొదలుపెడతారు. మార్ఫింగ్ చేసి వీడియోలు పెట్టడం తప్ప వాళ్ళకింకేమీ చేతకాదు. గత ప్రభుత్వంలో ఒకే కుటుంబ కబంధహస్తాల్లో రాష్ట్రాన్ని బంధించి...

(బీఆర్ఎస్ సభ్యుల అభ్యంతరాలతో సభకు అంతరాయం)

అధ్యక్షా, సర్వశిక్ష అభియాన్ వాళ్ళు, పశుమిత్ర సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఆర్టీసీ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, హోం గార్డులు, కాంట్రాక్టు టీచర్లు...

మిస్టర్ స్పీకర్:- త్వరగా కంక్లూడ్ చేయండి.

డా. జాటోత్ రామ్‌చందర్ నాయక్:- ...వీళ్ళందరూ వాళ్ళ ప్రభుత్వంలో అవస్థలు పడిన మాట వాస్తవం కాదా అధ్యక్షా? మరి ఈరోజు మేకపోతు గాంభీర్యం, లేకపోతే, దయ్యాలు వేదాలు వల్లించినట్లు చాలా చాలా మాట్లాడుతున్నారు. కానీ, గత పది సంవత్సరాలలో వాళ్ళు చెల్లించక పోవడం వల్ల కదా రైతులు ఆత్మహత్య చేసుకుంది, విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంది...

మిస్టర్ స్పీకర్:- త్వరగా కంక్లూడ్ చేయండి.

డా. జాటోత్ రామ్‌చందర్ నాయక్:- ...అదేవిధంగా కాంట్రాక్టర్లు, సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంది...

(బీఆర్ఎస్ సభ్యుల అభ్యంతరాలతో సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రామ్ చందర్ నాయక్ గారూ, డీవియేట్ కాకండీ. త్వరగా కంక్లూడ్ చేయండి.

డా. జాటోత్ రామ్‌చందర్ నాయక్:- అధ్యక్షా, ఉమ్మడి వరంగల్ జిల్లాను టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలని, మా మహబూబాబాద్ వంటి గిరిజన ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తే ఆర్థికంగా మా జిల్లా కూడా... భద్రాచలం వరకు కూడా మంత్రి గారు కొంత ఫోకస్ చేస్తే, తప్పకుండా మా గిరిజన ప్రాంతం అభివృద్ధికి నోచుకుంటుందని తెలియజేస్తున్నాను. థ్యాంక్యూ.

(బీఆర్ఎస్ సభ్యుల అభ్యంతరాలతో సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యుడు, శ్రీ చిక్కుడు వంశీకృష్ణగారూ..

డా. చిక్కుడు వంశీకృష్ణ :- అధ్యక్షా, నల్లమల పేరు వినని వాళ్ళు ఈ రాష్ట్రంలో ఉండరు. ఈ నల్లమల అటవీ ప్రాంతం, మన తెలంగాణకు ఊటీ లాంటిది. ఇంతకుముందే నేను చెప్పాను. కొండలు, కోనలు, అన్నింటికీ మించి శ్రీశైలంలో ఉన్న మల్లిఖార్జునస్వామిని ఈ తెలంగాణ రాష్ట్రంలో నివసించే ఏ ఆడబిడ్డ అయినా దర్శించుకోవాలంటే ఈ నల్లమల అటవీ ప్రాంతం నుంచే వెళ్ళవలసి వస్తుంది. అన్నింటికీ మించి ఈ ప్రాంతంలో జంతువులు, పక్షులతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది.

అంతేకాకుండా ఈ నల్లమల ప్రాంతం శివలింగాలకు, శివాలయాలకు నిలయం. ఆ ప్రాంతంలో ఇప్పటి వరకు గుర్తించినటువంటి 18 ప్రాంతాలున్నాయి. మొదటిది, శ్రీ ఉమామహేశ్వర టెంపుల్, ప్రతాపరుద్రుని కోట, సలేశ్వరం... ఈ సలేశ్వరం ఎటువంటిదంటే అధ్యక్షా, తెలంగాణ అమరనాథ్ వంటిది. దీనికి వెళ్ళేప్పుడు చాలా మంచి వాతావరణం, సాహసోపేతమైన జర్నీ ఉంటుంది. లొద్ది మల్లయ్య భైరాపూర్ చెరువు వ్యూ పాయింట్, మల్లెల తీర్థం, అక్కమాదేవి గుహలు, దత్త పాదాలు, ఆక్టోపస్ వ్యూ పాయింట్, వజ్రాల మడుగు, మద్దిమడుగు ఆంజనేయ స్వామి టెంపుల్, నరసింహులవాగు శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్, రాయలగండి శ్రీలక్ష్మీచెన్నకేశ్వరస్వామి టెంపుల్, అంతర్‌గంగ, గున్నపెంట, గీసుగండి, పెద్దరేవు, వీటితోపాటుగా గుండం, నల్లమల భైరవ కోన... ఇన్ని ప్రాంతాలున్నాయి. వీటన్నింటిలో కూడా శివాలయాలున్నాయి.

అధ్యక్షా, ఈ ప్రాంతాలన్నీ మన తెలంగాణలో అత్యంత ప్రముఖమైన, పర్యాటక కేంద్రాలుగా మార్చేందుకు అత్యంత అనువైన ప్రాంతాలు. గౌరవ మంత్రి గారు, ఇంఛార్జ్ మంత్రివర్యులు పెద్దలు గౌరవనీయులు దామోదర రాజన రసింహ గారితోపాటు, మా జిల్లా మంత్రులు, జూపల్లి కృష్ణారావు గారు రెండు రోజుల కార్యక్రమాన్ని చేపట్టాం. ఒకరోజు పూర్తి చేశాం. దానిలో ఒక విషయమేమంటే, ఈ అక్కమాదేవి గుహలు... ఈ అక్కమాదేవి కర్ణాటక రాజకుమారి. ఎప్పుడో వెయ్యి సంవత్సరాల క్రితం నేను మల్లిఖార్జున స్వామినే పెళ్ళిచేసుకుంటా అని చెప్పి, అక్కడి నుండి విచ్చేసి, ఆ గుహలలో తపస్సు చేస్తూ అక్కడ్నే చని పోయింది. ఆ గుహలు నేచురల్‌గా, మన వేయి స్థంభాల గుడి ఏరకంగా ఉంటుందో ఆ రకంగా ఆ గుహలుంటాయి. అవి వాస్తవంగా చూస్తే, పెట్టినట్టు అనిపించవు. అక్కడికి వెళ్ళ డానికి రెండు మార్గాలు ఉన్నాయి. శ్రీశైలం డ్యామ్ వెనక నుండే నీటి మీద నుండి వెళ్ళవచ్చు, రోడ్డు మార్గం ద్వారా కూడా వెళ్ళవచ్చు. గౌరవ మంత్రిగారిని నేను ఒక్కటే కోరు తున్నాను. దానిని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తే మన తెలంగాణ రాష్ట్రానికే ఒక మకుటం లాగా ఉంటుంది.

అధ్యక్షా, ఇక్కడ విషయమేమంటే, ఈ గుహలకు కుడి వైపున ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముంది. వాళ్ళు వారి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా లాంచీలు, స్టీమర్లు, స్పీడ్ బోట్ల ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటకులను ఆక ర్షించి కుడివైపునున్న ఆంధ్ర ప్రదేశ్ నుండి ఎడమవైపునున్న తెలంగాణ ప్రాంతంలోని అక్కమాదేవి గుహలకు తీసుకు వస్తున్నారు. కాబట్టి, గౌరవ మంత్రివర్యులకు నా విజ్ఞప్తి ఏమంటే, ఆ ప్రాంతం పర్యాటకంగా మంచిగా అభివృద్ధి చెందడానికి ఎంతో అనువైన ప్రదేశం. అక్కడ ఒక రోప్ వే వేసి, పేవ్‌మెంట్ వేసి, స్టీమర్ ద్వారా పర్యాటకులను ఆకర్షిస్తే మన తెలంగాణ రాష్ట్రానికి మంచి రెవిన్యూ జన రేట్ అవుతుంది. చాలా బాగుంటుంది. దానితోపాటుగా మద్దిమడుగు ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర ఎకో డెవ లప్‌మెంట్‌గానీ, అదేవిధంగా మల్లెల తీర్థం... చాలా బ్యూటి ఫుల్ ప్లేస్. అక్కడ కూడా రోప్ వే వేయాలి. గౌరవ మంత్రిగారు ఇప్పటికే రూ.25 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. వారికి నేను సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ, ఈ రూ.25 కోట్లు సరిపోవు. కాబట్టి, నల్లమల ప్రాంతంతో పర్యాటక అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేయా లని మా నల్లమల ప్రాంత ప్రజల తరఫున గౌరవ మంత్రివ ర్యులను, గౌరవ ముఖ్యమంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను. తడోబా ఫారెస్ట్, గంగపుత్ర పరీవాహక ప్రాంతమైనటువంటి కజిరంగ తరహాలోనే అభివృద్ధి చేస్తే బాగుంటుంది. కాబట్టి, గౌరవ మంత్రి గారినీ, గౌరవ ముఖ్యమంత్రి గారినీ నల్లమల ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా చేయాలని నల్లమల ప్రాంత ప్రజల తరఫున మరొక్కసారి కోరుతూ, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ మంత్రిగారూ...

11.30 ఉ.

శ్రీ జూపల్లి కృష్ణా రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బాలూ నాయక్ గారు, జయవీర్ రెడ్డిగారు, రామ చంద్ర నాయక్ గారు, డా. వంశీ కృష్ణ గారు వివిధ అంశాలపైన టెంపుల్ టూరిజం, జూ పార్కుకు సంబంధించి రకరకాల అభివృద్ధి కార్యక్రమాల గురించి అనేక విషయాలు ప్రస్తావించడం జరిగింది. ఇందులో మొదటిగా చెప్పినట్లుగా ప్రభుత్వం ఈరోజున టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం పాలసీని తీసుకువచ్చి వివిధ రంగాల్లో యావత్ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని సభ్యులు కోరిన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తా ఉన్నాం. ఇవన్నీ కూడా conceptual stageలో ఉన్నాయి. ఇవన్నీ కూడా రూపకల్పన దశలో ఉన్నవి. సభ్యులు చెప్పిన ప్రతి అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని సాధ్యాసాధ్యాలనన్నింటినీ పరిశీలించి వీలైనన్ని ఎక్కువ మంజూరు చేసే ప్రయత్నం చేసి మీ కోరికలు నెరవేర్చే ప్రయత్నం చేస్తామని చెప్పి సభ ద్వారా సభ్యులందరికీ సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎలాగో ఈరోజున టూరిజం పైన షార్ట్ డిస్కషన్ ఉంది. అన్నింటిపైనా సమాధానం చెప్పడం జరుగుతుంది అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం.631.

Q.No. 631(7)

DETENTION OF B.E. STUDENTS IN OSMANIA UNIVERSITY

Given Notice by S/SriAkbaruddin Owaisi,Ahmed Bin Abdullah Balala,Kausar Mohiuddin,Mohammed Majid Hussain, Mohammed Mubeen,Mir Zulfeqar Ali andJaffar Hussain:-Will the Chief Minister be pleased to state:

(a) Whether it is a fact that the Osmania University has issued orders to enforce detention policy for B.E students admitted in the academic year 2023-2024 onwards;

(b) if so, the details, there of;

(c) whether it is also a fact that the engineering students have to earn at least 50% of credits prescribed for their semester exams;

(d) the number of students passed and detained in the Government and Private Engineering Colleges in Telangana State under Osmania University Area;

(e) the details thereof?

Minister for Health, Medical, Family Welfare, Science & Technology (Sri Damodara Raja Narasimha):- **(a)** YES.

(b) In Osmania University detention system is there from ages and exempted the students from the detention rules from the academic year 2020-21 to 2022-23 due to Covid Pandemic. Again the detention system is continued from the academic year 2023-24.

(c) Yes.

(d) Yes.

(e) Number of students appeared is 2535; Number of students passed / promoted is 2205 Number of students detained is 330.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I thank the Hon'ble Minister Sir for giving reply to the question. I request your permission to speak for 2-3 minutes just to brief about this subject.

First and foremost, the most important thing is that we have Jawaharlal Nehru Technological University (JNTU) and also Osmania University (OU) and about 300 Engineering Colleges which are affiliated to JNTU and about 10 colleges affiliated to OU.

Hon'ble Speaker Sir, the reason for my raising this question through you to the Hon'ble Minister Sir is that whether the detention policy is same for OU and JNTU?

As per the information available with me, the detention policy in JNTU is that a student whoever earns a credit score of less than 25% is detained and for OU the credit score is 50%. Why is this disparity Sir?

One more important thing which I would like to bring to your kind notice and through you to the Hon'ble Minister saheb is that we have Autonomous Colleges also. In the autonomous colleges, the management is very lenient and they are promoting the students. I have the list. A newspaper article says that in JNTU, the credits are 25% and the passing percentage of students is 40% there.

You may imagine that if we make the credits as 50% in JNTU, so what would be the passing percentage? This is not only one disparity. If I am wrong, I may be corrected.

Hon'ble Speaker Sir, my second question is that is there a disparity in the syllabus or not? Disparity in the scheme of instructions, course content, syllabus across the University colleges, autonomous colleges, constituent colleges and affiliated colleges, they have totally different syllabi. Through you, I request the Hon'ble Minister saheb whether it is JNTU or OU or Autonomous Universities, the syllabus has to be the same. The rules have to be the same. The detention policy has to be the same.

Hon'ble Speaker Sir, also if we have to go into the details, I would like to ask the Hon'ble Minister through you with regard to Make Up / Advanced Supplementary Examinations. OU does not have such an exam. Through you, I suggest and request the Hon'ble Minister to hold

a make up exam or an advanced supplementary exam as mandatory for facilitating the students to get two opportunities so as to enable them to earn requisite credits. If implemented, the number of detained students may get decreased in subsequent years. The reason for me requesting and giving this suggestion is that the drop-out level of students in Engineering courses is increasing. If this credit score is increased to 50%, the drop-out level will further increase.

Earlier also, I have spoken about the non uniformity in the credits of OU and JNTU. Again I would like to bring to your kind notice and through you to the Hon'ble Minister saheb is that the credit system says that the students must earn a minimum percentage of credit usually around 50% - 60% to be promoted. This includes credits from Theory, Lab courses, Lab work, Practical projects etc. I would like to ask the Hon'ble Minister saheb that in theory courses is there uniformity or non uniformity. In credits assigned for theory courses in different disciplines / branches, for example, some courses are of 4 credits, some are of 3 credits and some are of two credits etc., which will be challenging for the students in decision making on the point of view of selection of courses for earning the credits. When we see the Lab courses also, there is no uniformity in the credits. If I am wrong, I may be corrected. I am raising this question and I want an answer for this sir. Credits assigned for some of the Lab Practical, Project Courses are of 3 credits as maximum and one credit as minimum which is adversely affecting the relaxation in promotion to higher semester. This is also a problem Sir. It is therefore suggested to assign credit uniformity for theory courses, Lab courses, Practical projects etc. across all the disciplines / branches of all the study programmes.

Hon'ble Speaker Sir, one more thing also needs to be corrected and I would like to ask through you the Hon'ble Minister saheb about the mandatory courses. I would like to know some courses are kept as mandatory in entire curriculum which do not have credits but have to be cleared and do not include in the calculation of credit. How is it possible? How can they not be included Sir? It is therefore, through you I suggest and request the Hon'ble Minister Sir to include these mandatory courses also for calculation of earning credits .

Hon'ble Speaker Sir, now another important point is about re-admission. To re-admit to the year of detention, a student must pay the full tuition fee for that year. The detained students are deprived of Government Fee Reimbursement scheme. Am I right or wrong Sir? They are not only denied of Government Fee Reimbursement but also are not allowed to attend the college after detention. If I failed the exams, detained and not promoted, at least I should be allowed to come to the college, study and clear my exams. But, I am not allowed for the same. This is what OU says. It is therefore suggested to extend the Government Fee Reimbursement Scheme and also allow the students to continue coming to the college.

Sir, another important thing I would like to bring to the Hon'ble Minister saheb's kind notice through you is Binding on Course Completion period. This is very important issue. If I am wrong, I may be corrected. In OU for the Engineering students, they have a 4 year course. The students are being told to complete the same in 6 years. Courses like MBBS, Architecture, Law, Pharmacy or any other course, total time for completion of course is double the course period. You are detaining them and instructing them to clear the Engineering course in six years. This also needs to be corrected Sir. Seeing all these issues, through you lastly, I request the Hon'ble Minister to please call for a meeting of the Managements of the Engineering Colleges and also the students and have a similar policy whether it be JNTU or OU. Hon'ble Speaker Sir, at least for this year, I request that this rule may be relaxed so that we can save the future and the career of the students. This is the most important thing which nobody is understanding.

Hon'ble Minster has given me a very good reply. I thank you for that reply Sir. But in his reply, the Hon'ble Minister has stated that 2205

students have passed or promoted. Out of 10 subjects, in Osmania University, 50% subjects are required to be cleared and in JNTU, 25% subjects are required to be cleared.

I would like to know from the Hon'ble Minister that as to how many students have cleared all the exams, all the papers and all the subjects. When we see that Sir, the percentage of clearance of all the subjects in OU is less than 20%. I once again through you, request for arranging a meeting. We would sit together. System, rules, and promotion rules for all of them should be made the same whether it be JNTU or otherwise. And lastly Sir, for autonomous universities, Special Inspection Teams should be appointed. They are just passing and promoting the students whether they write the exams properly or not. This lack is because of the autonomous universities. Due to this weakness, engineering students are not getting jobs.

These are my questions and I hope that the Hon'ble Minister Sir would re-look into this.

11.40 ఉ. Lastly, for Autonomous Universities, a Special Inspection Team should be there. They are just pushing the students whether they write the examination correctly or not. Autonomous Universities are just promoting and passing them. Because of these Autonomous Universities this is lacking. Due to this weakness, Engineering students are not even getting a job. Sir, these are my questions and I hope Hon'ble Minister saheb would re-look into this. Thank you Sir.

SRI C.DAMODAR RAJANARSIMHA:- This question is related to the professional courses particularly the engineering courses and the future of the talented, hard working students. One Hon'ble Member, Akbar Uddin Owaisi has just said that it is pertaining to the different syllabus in JNTU, Osmania and Kakatiya Universities in our State. Second is the policy of detention, third is the issue with regard to the number of credits per Semester overall for the academic year and another most important thing is the average pass out of students that year. The most important thing is advanced supplementary examination course to be given to the students and the re-admission. The re-admission is again related to the fees reimbursement. Sir, to a very great extent I welcome the suggestions given by the Hon'ble Member and particularly the regulatory powers of the University should be much more stringent and strong with regard to the autonomous universities. With regard to the meeting to be conducted between the managements, the universities and the students which is very essential to resolve several issues which have been raised by the Hon'ble Member. At the earliest we will call for a meeting with the Department, the concerned Universities, the Vice Chancellors, the Management and the students and try to resolve the issue of the detention, the credits and also the period of re-examination and the re-admission and also the issue of the fees reimbursement. These are main issues and this can be sorted out by sitting across the table, and we will very shortly call for the Meeting of the Universities, the Department as well as Management. Thank You, Sir.

MR. SPEAKER:- Owaisi Saheb.

SRI AKBARUDDIN OWAISI:- Sir, at least I would like to state that the Detention Policy has been suddenly introduced. Sir, it was not there earlier for two to three years but this year they have suddenly introduced this and many students were unaware of this. They did not know that if you do not earn certain credits, you will be detained. so, I request you that at least for this year, this detention policy should be scrapped and a similar policy should be adopted whether it may be JNTU, Osmania University, Kakatiya University etc. One similar policy and one rule should be adopted and credits and syllabus also should be the same. There are many corrections therein which I have just stated through you. If a meeting is convened, these corrections could be carried out. Hence, for this year, if this detention policy is suspended, I would be grateful and the future of the students would be saved.

SRI C. DAMODAR RAJANARSIMHA:- The main issues related to today's question is the policy, the credit, the syllabus, the detention and readmission. Sir, with regard to the policy of Detention, డిటెన్షన్ అనేది కొత్తదేమీ కాదు, the policy is there for the last 40 to 50 years, but in between, the Universities are given relaxation. The request of the Hon'ble Member that at least for this year the relaxation may be given, Government have, in principle taken a decision to relax the same for this year Sir.

MR. SPEAKER:- Here, names of 7 MIM Members have been mentioned. Shall I call all of them? Is it sufficient? Thank You. The remaining questions are deemed to have been answered. The Question Hour is over. Now, Condolence Motions.

సంతాప ప్రతిపాదనలు

1. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మెట్‌పల్లి శాసనసభ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి గారు 1998వ సంవత్సరంలో మెట్‌పల్లి శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలలో గెలుపొందింది. మెట్‌పల్లి శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. శ్రీమతి జ్యోతిదేవి గారు ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. వీరు రాజకీయాలలోకి వచ్చి 1994వ సంవత్సరంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొంది ఎం.పి.పిగా ఎన్నికయ్యారు. వీరు ఆల్ ఇండియా మహిళా ఎం.ఎల్.ఏల అసోషియేషన్ నాయకురాలిగా వ్యవహరించారు. చట్ట సభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని తన వంతు కృషి చేశారు. వీరు తన నియోజకవర్గానికి ఎనలేని కృషిచేశారు. వీరు 2024వ సంవత్సరం నవంబరు 8వ తేదీన మరణించారు. వీరి వయస్సు 70 సంవత్సరాలు.

2. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు శాసన సభ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు శ్రీ ఊకె అబ్బయ్య గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఊకె అబ్బయ్య గారు 1983వ సంవత్సరం నుండి 1984వ సంవత్సరం వరకు బూర్గంపాడు శాసనసభ నియోజకవర్గం నుండి 1999వ సంవత్సరం నుండి 2004వ సంవత్సరం మరియు 2009వ సంవత్సరం నుండి 2014వ సంవత్సరం వరకు ఇల్లెందు శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు సింగరేణిలో ఉద్యోగం చేస్తూ 1981వ సంవత్సరం సర్పంచ్ ఎన్నికలలో సూదిమళ్ళ పంచాయితీ నుంచి గెలుపొందారు. వీరు తన నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2024వ సంవత్సరం నవంబరు 24వ తేదీన మరణించారు. వీరి వయస్సు 72 సంవత్సరాలు.

3. ఉమ్మడి మెదక్ జిల్లాలోని దొమ్మాట శాసన సభ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు శ్రీ డి. రాంచంద్రారెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ డి. రాంచంద్రారెడ్డిగారు 1985వ సంవత్సరం నుండి 1989వ సంవత్సరం వరకు దొమ్మాట శాసనసభ నియోజకవర్గం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు తన నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2024వ సంవత్సరం నవంబరు 24వ తేదీన మరణించారు. వీరి వయస్సు 85 సంవత్సరాలు.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతి, శ్రీ ఊకె అబ్బయ్య మరియు శ్రీ డి. రాంచంద్రారెడ్డి గార్ల ఆత్మలకు శాంతి చేకూరేందుకు రెండు నిమిషాల పాటూ మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

Now, we will take up Government Bill.

GOVERNMENT BILLS

THE YOUNG INDIA PHYSICAL EDUCATION AND SPORTS UNIVERSITY OF TELANGANA BILL, 2024

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the Motion for leave to introduce the Young India Physical Education and Sports University of Telangana Bill, 2024.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INORMATIONI TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Young India Physical Education and Sports University of Telangana Bill, 2024."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Young India Physical Education and Sports University of Telangana Bill, 2024."

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it'

The Motion is carried and the Bill is introduced.

MR.SPEAKER:- I request the Minister for Health and Medical on behalf of the Chief Minister to move the Motion for leave to introduce the Telangana Universities (Amendment) Bill, 2024.

SRI C.DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE AND SCIENCE & TECHNOLOGY) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Universities (Amendment) Bill, 2024."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Universities (Amendment) Bill, 2024."

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The Motion is carried and the Bill is introduced.

11.50 ఉ. **మిస్టర్ స్పీకర్:** వాయిదా ప్రతిపాదనలు..

వాయిదా ప్రతిపాదనలు

1. శ్రీ టి. హరీష్‌రావు గారు మరియు ఇతరులు.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గం, లగచర్ల ఫార్మా పేరిట భూసేకరణను ప్రతిఘటించిన గిరిజన రైతులను నిర్బంధించడము గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమయినది.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

2. డా. పాల్వాయి హరీష్‌బాబు మరియు శ్రీ పాయల్ శంకర్‌గార్లు .. కొమురం భీం అసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ ఫారెస్టు డివిజన్‌లో జరుగుతున్న పెద్దపులి దాడిలో అధిక సంఖ్యలో ప్రజలు చనిపోవడం మరియు గాయపడిన బాధితులకు నష్టపరిహారం చెల్లించడం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమయినది.

3. శ్రీ కూనంనేని సాంబశివరావుగారు... నగరంలోని మూసీ ప్రభావిత ప్రాంతాల ప్రక్షాళన మరియు హైడ్రా పథకం అమలు గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమయినది.

The House is adjourned for tea-break.

(Then the House is adjourned at 11.54 AM for Tea-break.)

2.20 మ. **(టీ విరామానంతరం తిరిగి మధ్యాహ్నం 2.20 నిమిషాలకు సభ ప్రారంభమయింది.)**

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- "తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక విధానం" పై స్వల్పకాలిక చర్చ..

"తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక విధానం" – స్వల్పకాలిక చర్చ:

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు.. 'రైతులకు బేడీలు సిగ్గు సిగ్గు', రైతు సంఘాలకు బేడీలు సిగ్గు సిగ్గు', లగచర్ల గిరిజన రైతులకు బేడీలు' అనే స్లోగన్స్‌తో ఉన్న ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతూ నినదించసాగారు.)

శ్రీ జూపల్లి కృష్ణారావు(గౌరవ మద్యపాన నిషేధం మరియు ఆబ్కారీ శాఖ, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు):-:- అధ్యక్షా, ఈరోజు టూరిజం పాలసీ పైన షార్ట్ డిస్కషన్‌లో భాగంగా....,

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు 'గిరిజన రైతులకు బేడీలా, 'ఇదేమీ రాజ్యం ఇదేమీ రాజ్యం, దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం' అని నినదిస్తూ, 'భరించలేక, సహించలేక' అంటూ బీఆర్ఎస్ సభ్యులు వారి వారి సీట్ల నుండి లేచి నిలబడి నినదించసాగారు.)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ మినిస్టర్ గారూ...

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, పరిశ్రమలు మరియు వాణిజ్యం మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రులుగా బాధ్యతలు నిర్వహించిన హరీష్‌రావుగారికి, ప్రశాంత్ రెడ్డిగారికి రూల్స్, ప్రొసీజర్స్‌కి సంబంధించి అన్ని తెలిసినప్పటికీ...., ప్రతీ రోజూ కూడా శాసన సభ నుండి బులిటెన్‌ను విడుదల చేస్తున్నాము. ఈ బులిటెన్ ప్రకారం ఈరోజు ఏమైంది అధ్యక్షా? Members shall not shout slogans, distribute pamphlets, leaflets and any other literature material in the precincts of the House. సార్ ఈరోజు వారు display చేయడం, అనేక సందర్భాలలో వారు సభకు సంబంధించిన సాంప్రదాయాలను గౌరవించకపోవడం, గౌరవ శాసన సభాపతిగారు ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టడం అనేది సరికాదు అధ్యక్షా. నేనీరోజు వారికి స్పష్టంగా చెబుతున్నాను. వారు రెయిజ్ చేసే ప్రతి అంశంలో ప్రభుత్వం ఖచ్చితంగా జవాబు చెప్తది. మీరు ఈరోజు జరిగిన బీఏసీ సమావేశంలో వారి అభిప్రాయాలను తీసుకున్నారు. అభిప్రాయాలను తీసుకొని మీరు వారికి కేటాయింపు చేసిన రోజు సబ్జెక్ట్ పరంగా తప్పకుండా ప్రభుత్వం ముందుకు వచ్చి సమాధానం చెప్తది. మాకు బాధ్యత ఉంది. ప్రజల పక్షాన బాధ్యత ఉంది. ప్రభుత్వపరంగా మాకు బాధ్యత ఉంది. కేవలం సభా సమయం వృధా చేయడానికి, అడ్డుతగలడానికి, ఈరోజు సభ నడవద్దని ఆలోచన చేస్తున్నారు. ఈరోజు నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఇది సరైన సాంప్రదాయం కాదు. దయచేసి మీరు తీసుకొచ్చిన pamphlets and leaflets వెంటనే మీద్వారా లెజిస్లేచర్ సెక్రటేరియట్‌కు సంబంధించిన సిబ్బందికి ఇచ్చి వాటిని విత్‌డ్రా చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం.. అంటూ వారు ఇంకనూ నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు.)

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, ప్లీజ్ కూర్చోండి.

نہیں چلے گا نہیں چلے گا، تاناشاہی نہیں چلے گا۔

మిస్టర్ స్పీకర్:- ముందు అన్ని pamphlets నా దగ్గరకు పంపించండి. మార్షల్స్ ఎవరున్నారో వెళ్లి తీసుకోండి.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా):- మాకు మైకు ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్:- ఇస్తాను. ముందు నాకు pamphlets పంపించండి.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా):- సార్ మీ మాటను గౌరవించాను. మైకు ఇవ్వండి సార్. మైకు ఇస్తే ఇవి మీకు పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్:- మార్షల్స్‌ను పంపిస్తా, అవి ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- డెప్యూటీ సిఎం గారూ..

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి–ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, సభ్యులుగా వారికి ఈ సభ పైన, సభాపతిగా మీపైన కొంత గౌరవ, మర్యాదలు కూడా ఉండాలి అధ్యక్షా. వారు ఎల్.ఏ మంత్రిగా, ఆర్థిక మంత్రిగా చేశారు. నేను రూల్స్ బుక్‌ను కోట్ చేసి మరీ చెబుతున్నాను. అధ్యక్షా, RULES TO BE OBSERVED BY MEMBERS ... ఈ పుస్తకం (రూల్స్ బుక్‌ను చూపిస్తూ) ఈ సభలో వీరందరూ కలిసి కూర్చొని తయారు చేసిందే అధ్యక్షా. Page No.117 in Rules Book..shall not interrupt any member while speaking by disorderly expression or noises or in any other disorderly manner..

అధ్యక్షా, గౌరవ మంత్రిగారు టూరిజం పాలసీ మీద లేచి మాట్లాడుతుంటే ఇవతల noise చేయడం అనేది కరెక్ట్‌కాదు. Shall not shout slogans in the House; ఈ హౌస్‌లో ఎటువంటి స్లోగన్స్ చేయకూడదు. అదే విధంగాshall not wear or display badges of any kind in the House; shall not display flags, emblems or any exhibits in the House without the permission of the Speaker..ఇంత స్పష్టంగా ఇదే సభలో ఉన్న పెద్దలందరూ కలిసి కూర్చొని తయారు చేసుకున్న ఈ రూల్స్ బుక్ ఇంత స్పష్టంగా చెబుతుంటే, వాళ్లు డిస్‌ప్లే చేసుకుంటూ, స్లోగన్స్ ఇచ్చుకుంటూ, సభ మర్యాదను తీస్తూ, నడిరోడ్డులో స్లోగన్స్ ఇచ్చినట్లుగా సభలో అట్లా నిలబడి మాట్లాడడం కరెక్ట్ కాదు. అధ్యక్షా. వారంతా గౌరవ సభ్యులు, సీనియర్ సభ్యులున్నారు. మీద్వారా వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రానికి ఒక అత్యవసరమైన టూరిజం పాలసీ, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని, తెలంగాణ సంస్కృతిని, ఈ తెలంగాణ ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పుకోవడానికి కావలసిన టూరిజం పాలసీ గౌరవ మంత్రిగారు ఈ సభలో పెడుతున్నారు కాబట్టి సభ్యులు గౌరవంతో కూర్చోవలసిందిగా కోరుతున్నాను. ఈ సభపైన వారికి గౌరవం ఉండాలి. సభాపతిగా మీ పైన కూడా వారికి గౌరవం ఉండాలి. దయచేసి గౌరవ సభ్యులందరూ కూర్చోవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

نہیں چلے گا نہیں چلے گا، تاناشاہی نہیں چلے گا۔

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారూ, ప్లీజ్ దయచేసి కూర్చోండి.

శ్రీ టి. హరీష్ రావు:- మైకు ఇవ్వండి సార్. మైకు ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్:- నేను ఇస్తాను అని చెప్పినా, మీరు మళ్లీ ఆ విధంగా చేస్తే ఎట్లా? ఇప్పటివరకూ డెప్యూటీ సిఎంగారు కూడా రిక్వెస్ట్ చేశారు. సభా మర్యాదలను కాపాడండి. సభలో స్లోగన్స్ చేయవద్దు, సభలో లేఖలు చూపించవద్దు, అన్నీ మీకు తెలుసు, మీకు తెలవనివి కావు, మీకు, ప్రశాంత్ రెడ్డిగారికి తెలవనివి కావు.

(మైకు ఇవ్వాలంటూ బీఆర్ఎస్ పార్టీ సభ్యులు కోరసాగారు.)

కూర్చోండి ఇస్తాను.

(ప్లీజ్ మైకు ఇవ్వండి సార్, 30 రోజుల నుండి రైతులు జైలులో ఉన్నారు. రైతుల కంటే ఎక్కువా సార్, ఈ రాష్ట్రానికి రైతులు వెన్నెముక సార్, దండం పెడతాను సార్, మైకు ఇవ్వండి.. అని బీఆర్ఎస్ పార్టీ సభ్యులు టి. హరీష్‌రావు గారు గౌరవ సభాపతిని కోరారు.)

2.30 మ. మీ మీద చాలా గౌరవం ఉన్నది. ఆ గౌరవాన్ని కాపాడుకునే బాధ్యత మీమీద ఉన్నది. మీరు కూర్చోండి మైకు ఇస్తాను. ప్లకార్డులు లోపలికి తేకూడదని మీకు తెలుసు. అందరం కలిసే రూల్ బుక్ తయారు చేశాము. లోపలికి ప్లకార్డులు తీసుకొచ్చి చూపిస్తున్నారు. స్లోగన్స్ చేయవద్దని తెలిసినా కూడా చేస్తున్నారు.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్, మీరు కూర్చోండి. మైకు ఇస్తాను. హరీష్‌రావు గారూ, హరీష్‌రావు గారూ మైకు ఇస్తాను కూర్చోండి.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ' రైతులపై థర్డ్ డిగ్రీనా... సిగ్గు సిగ్గు' అని నినదించసాగారు.)

పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు కూర్చోండి. ఇది మంచి ప్రాక్టీస్ కాదు.

نہیں چلے گا نہیں چلے گا، تانا شاہی نہیں چلے گا۔

మిస్టర్ స్పీకర్:- సభా సాంప్రదాయాలు దెబ్బ తీసే విధంగా ఉన్నాయి. కొత్త సభ్యులకు మీరు ఏం నేర్పిస్తారు? హరీష్‌రావు గారూ...,

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం ..దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం' అంటూ నినదించసాగారు.)

హరీష్‌రావు గారూ, మీరు కూర్చుంటే మీకు మైకు ఇస్తాను. సభా సాంప్రదాయాలు దెబ్బ తీసే విధంగా చేయకండి. మీరు కూర్చోండి. ప్లకార్డులు నాకివ్వండి.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం .. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం' , రైతులకు బేడీలు.. సిగ్గు సిగ్గు అంటూ నినదించసాగారు.)

ప్లకార్డులు పంపివ్వండి. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ, ఇది మంచి పద్ధతి కాదు. గౌరవ మంత్రి జూపల్లి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, వాళ్ళకి గడచిన పది సంవత్సరాల్లో ఈ రాష్ట్ర ఆదాయం పెంచాలి, యువతకి ఉద్యోగాలు కల్పించాలి, ఉపాధి కల్పించాలనే కనీస విజ్ఞత లేకుండా ఆ విధంగా చేస్తుంటే, వారు పది సంవత్సరాలు చేయని పనిని, ఈ రోజు రాష్ట్రంలో టూరిజం పాలసీ తీసుకొచ్చి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగం కల్పిస్తూ, రాష్ట్ర ఆదాయం పెంచాలని చేస్తుంటే, వీళ్ళు ఏదో గొప్పగా చేసినట్లు మాట్లాడుతున్నారు అధ్యక్షా. వాళ్ళకు ఏ అంశంపై కూడా మాట్లాడే నైతిక అర్హత లేదు అధ్యక్షా. వందలాది మంది బిడ్డలు ప్రాణత్యాగం చేశారు. ఏం చేసింద్రు మీరు? దయచేసి మీ కోసం కాదు, మా కోసం కాదు. యావత్ రాష్ట్ర నిరుద్యోగ యువత కోసం, ఉద్యోగాల కల్పన కోసం, ఉపాధి అవకాశల కోసం మీరందరూ కూడా సహకరించాలి. మీరు చేయలేని పనిని మేము చేస్తుంటే, మీకు ఏమైనా కోపం ఉంటే మమల్ని తిట్టండి. కాని, ఇంత అనుభవం ఉన్న వాళ్ళు సభను అడ్డుకోవడమనేది చాలా దుర్మార్గమైంది. అధ్యక్షా, నేను ఒక కొటేషన్ చెబుతాను. “The world is a book and those who do not travel read only one page” by Saint Augustine. “We travel not to escape life, but for life not to escape us.” “Tourism is a driver for peace, prosperity and mutual understanding.”

అంతేకాదు అధ్యక్షా. పర్యటన అంటే, ఒక సాంస్కృతిక అన్వేషణ, సంపూర్ణ జీవన అనుభవ వీక్షణ. అధ్యక్షా, పర్యటన అంటే, సృష్టిలోని అందాలతో మమేకం. మనిషిలోని అంతర్గత ప్రపంచంలోకి ప్రయాణం చేయడం. ఎందుకు చెప్పాము అధ్యక్షా? నాకోసం కాదు, వాళ్ళ కోసం కాదు. రాష్ట్రంలో రాష్ట్ర ఆర్థిక స్థితి దిగజార్చింది వాళ్ళే. ఇదే గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు ఏం మాట్లాడారు అధ్యక్షా? బంగారు పళ్లెంలో అధికారం అప్పజెప్పినం అని మాట్లాడారు. బంగారు పళ్లెంలో ఏం ఉందని తీసి చూస్తే, అప్పుల కుప్ప, చిప్ప చేతికిచ్చిపోయారు. ఆ పరిస్థితి నుండి రాష్ట్రాన్ని కాపాడాలనే ఆలోచనతో ఈ రోజు టూరిజం గురించి షార్ట్ డిస్కషన్ పెడుతుంటే, ఈ విధంగా అడ్డగించడం కరెక్ట్ కాదు. నేను గౌరవ సభ్యులకు వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మిగతా అంశాలుంటే స్పీకర్ గారు పర్మిషన్ ఇస్తామన్నారు. ఒకటే అధ్యక్షా. అందుకే ఈ సందర్భంలో పర్యాటకం అంటే, వినోదం కోసం ప్రయాణం చేయడమని క్లుప్తంగా చెప్పవచ్చు. పర్యాటక రంగం కేవలం ఆదాయ వనరు మాత్రమే కాదు. మన వారసత్వం, ప్రాచీన సంస్కృతి,

సాంప్రదాయాలను తిరిగి మన కళ్ళ ముందు ఆవిష్కృతం చేస్తుంది. అలాగే చరిత్ర సంస్కృతిని తెలుసుకోవాలంటే, పఠనాభిరుచే కాదు, పర్యాటక ఆసక్తి కూడా కావాలి. అలాగే, ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో పర్యాటక రంగం ఒకటి. ఇది ఉద్యోగ, ఉపాధిని సృష్టిస్తుంది. ఎగుమతులను ప్రోత్సహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సంపద సృష్టిస్తుంది. World Travel and Tourism Council ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సృష్టిస్తున్న కొత్త ఉద్యోగాల్లో ప్రతి నాలుగింటిలో ఒకటి టూరిజం ద్వారా వస్తుంది. అదేకాకుండా మొత్తం ఉద్యోగాల్లో 10.5 శాతం, ప్రపంచ జీడీపీలో 10.4 శాతం ఉంది అధ్యక్షా. అలాగే....,

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషం.. వార్షల్స్ ఎక్కడున్నారో సభ్యుల దగ్గరికి వెళ్ళి, ప్లకార్డులు నా దగ్గరికి తీసుకొని రండి. సభా మర్యాదను కాపాడవలసిన సభ్యులు, ఈ విధంగా సభా గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మీరు చేస్తున్నారు. ప్లకార్డులు ఇవ్వండి. హరీష్ రావు గారూ, హరీష్‌రావు గారూ..

نہیں چلے گا نہیں چلے گا، تانا شاہی نہیں چلے گا۔ ప్లకార్డులు ఇవ్వండి. హరీష్ రావు గారు మీకు మాట్లాడే అవకాశం ఇస్తానని చెప్పాను. ప్లకార్డులు హ్యాండోవర్ చేసేయండి. మీ స్థానాల్లో మీరు కూర్చోండి అవకాశం ఇస్తాను.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యులు పోడియంను చుట్టుముట్టారు.)

House is adjourned to meet again at 10.00 a.m. tomorrow i.e. on 17th December, 2024.

(The House, then adjourned at 2:40 P.M. to meet again at 10.00 A.M. on Tuesday, the 17th December, 2024).

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad."